పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 161 గురువారం 26-3-2026 పేజీలు 12 వెల 5/-



# క్యూ కట్టిన రాజధాని

## గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 30 శాతం బంకులు మూత

**హైదరాబాద్ సిటీ, మార్చి 25 మీడియా టుడే**

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌కు కొరత లేదని అటు కేంద్ర ప్రభుత్వం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం పదే పదే చెబుతున్నాయి! రాష్ట్రంలో పెట్రోల్ కొరత లేదని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ బుధవారం ప్రకటన కూడా విడుదల చేసింది. రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని.. కొన్ని పెట్రోల్ బంకులకు నిర్ణీత సమయానికి ట్యాంకర్లు చేరుకోకపోవడంతో నో స్టాక్ బోర్డులు పెట్టారని, కొరత కారణంగా కాదని మంత్రి ఉత్తమ్ వివరణ ఇచ్చారు! జిల్లా కలెక్టర్, పోలీసులు, పౌరసరఫరాల శాఖ అధికారులు.. అందరిదీ అదే మాట. తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేయగా.. ప్రజల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన తెలిపారు! కానీ.. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పెట్రోల్ బంకుల్లో 30 శాతం మేర మూతబడ్డాయి. తెరిచి ఉన్న ఏ పెట్రోల్ బంకు వద్ద చూసినా బారులు తీరిన కార్లు... ద్విచక్రవాహనాలు.. రోడ్లపైకి చేరిన క్యూలు.. ఇదీ పరిస్థితి. బంకుల వద్ద పెట్రోల్ కోసం రెండు రోజుల నుంచి వాహనదారులు పడిగాపులు పడుతున్నారు. గంటలకొద్దీ క్యూల్లో నిరీక్షిస్తున్నారు. కొన్ని బంకుల వద్ద 2-3 గంటల వ్యవధిలోనే పెట్రోల్ అయిపోతుండడంతో నో స్టాక్ బోర్డులు పెట్టేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 2400 బంకులు ఉండగా అందులో 700పైగా బంకులు ఖాళీ అయ్యాయి. ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో.. మార్చి నెలలో అయిల్ కంపెనీలు కచ్చితంగా నగదు చెల్లిస్తేనే పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లను పంపిస్తామన్న నిబంధనను చమురు సంస్థలు అమలు చేయడమే ఇందుకు కారణమని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రెడిట్ సౌకర్యాన్ని నిలిపివేయడంతో పాటు రూ.లక్షల్లో ఉన్న పాత బకాయిలు చెల్లిస్తేనే ఇండెంట్‌పై చమురు పంపిస్తామని అయిల్ కంపెనీలు స్పష్టం చేసినట్టు సమాచారం. నగరంలోని పలువురు యాజమానులు అలా డబ్బులు చెల్లించలేపోతుండడంతో సరఫరాలో అటంకాలు ఎదరవుతున్నాయని తెలుస్తోంది. కారణమేదైనాగానీ.. 30 శాతం బంకులు మూతబడ్డంతో మిగతా 70 శాతం బంకులపై దాదాపు 50 శాతం మేర అధికంగా భారం పడింది. దీంతో వాహనదారుల రద్దీని అదుపుచేసేందుకు బారికేడ్లు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ పోలీసులను సైతం మోహరించాల్సి వచ్చిందంటే పరిస్థితి ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. "చాలా మంది డబ్బాల్లో పెట్రోల్/డీజీల్ కొనుక్కెళ్తున్నారు.. చమురు కొరత ఉందన్న వదంతులు నమ్మి ఆందోళనతో ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు" అని అధికారులు అంటున్నారుగానీ.. పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న దృశ్యాలు అలా లేవు. తెరిచి ఉన్న ఏ బంకు వద్ద చూసినా వందల కొద్దీ వాహనాలు గంటలతరబడి బారులుతీరి ఉంటున్నాయి తప్ప.. డబ్బాలు పట్టుకుని ఉన్నవారు అరుదుగా కనిపిస్తున్నారు. చాలా బంకుల్లో అసలు అలా డబ్బాల్లో పెట్రోల్/డీజీల్ పోయడానికి నిరాకరిస్తున్నారు. వచ్చిన వాహనాలకు సైతం ట్యాంక్ మొత్తం నింపట్లేదు. ఒక పరిమితి మేరకే పోస్తున్నారు. అలా పోసినా కూడా కొద్దిసేపట్లోనే నిల్వలు నిండుకోవడంతో 'నోస్టాక్' బోర్డు పెట్టేస్తున్నారు. పెట్రోల్/డీజిల్ కోసం పెద్ద ఎత్తున వాహనదారులు బంకుల వద్దకు ఉదయాన్నే చేరుకోవడంతో.. బుధవారం పొద్దున 10 గంటలలోపే 20 శాతానికి పైగా బంకుల్లో ఇందనం ఖాళీ అయిపోయినట్లు తెలిసింది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 22న 3,024 కిలోలీటర్ల ఇంధనం అమ్ముడవగా.. తప్పుడు ప్రచారాల వల్ల 23న ఆ సంఖ్య రెట్టింపై 6,400 కిలోలీటర్లకు చేరుకుందని సీపీ సజ్జనార్ తెలిపారు. ఇలా డిమాండ్ పెరిగి, సరఫరా తగ్గడంతో.. స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే బస్సులు, వ్యాన్లు, ఆటోల డ్రైవర్లు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అసలే పెట్రోల్, డీజిల్ దొరక్క ఇబ్బందులు పడుతుంటే.. కొన్ని పెట్రోల్ బంకుల్లో కేవలం నగదు చెల్లిస్తేనే పెట్రోల్ పోస్తామని, ఆన్‌లైన్ పేమెంట్లను అంగీకరించబోమని బోర్డులు పెట్టడం గమనార్హం.

**ఇంత కష్టకాలంలో ఆ నిబంధన ఎందుకు?**

గుర్తుందా? విమాన పైలట్లకు అలసట తగ్గించడానికిగాను వారి విశ్రాంతి సమయాన్ని పెంచుతూ పలు నిబంధనలతో పౌర విమాన యాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) నిరుడు 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్'ను అమల్లోకి తెచ్చింది. కానీ, ఆ నిబంధనలను ఇండిగో సంస్థ పాటించకపోవడంతో.. గత ఏడాది డిసెంబరులో పలు విమానాలు రద్దయిపోయి, విమానాశ్రయాలన్నీ రద్దీతో బస్టాండ్లను తలపించాయి! దీంతో రంగంలోకి దిగిన డీజీసీఏ.. పైలట్ల వారాంతపు విశ్రాంతి నిబంధనలను తాత్కాలికంగా సడలించింది. కానీ, యుద్ధం కారణంగా అసలే ఇంధన సరఫరాపై ఆందోళనతో ప్రజలు ఇప్పటికే బిక్కుబిక్కుమంటున్న సమయంలో.. 'ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో నగదు చెల్లిస్తేనే పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లను బంకులకు పంపిస్తాం' అనే నిబంధనను ఇంత కచ్చితంగా అమలు చేయడం, బంకు యజమానులకు క్రెడిట్ సౌకర్యాన్ని నిలిపివేయడమే కాక పాత బకాయిలు చెల్లించాలని పట్టుబట్టడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పైగా.. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు విమాన ప్రయాణికుల ప్రాణాలకు, వారి భద్రతకు సంబంధించిన అంశం. అలాంటి విషయంలోనే సర్కారు నిబంధనలు సడలించగా.. కేవలం ఆర్థికపరమైన ఈ విషయంలో చమురు సంస్థలు ఎందుకింత పట్టుదలగా వ్యవహరిస్తున్నాయని ప్రజలు నిలదీస్తున్నారు.

# దేశంలో ఇంధన కొరత లేదు

- ఇప్పటికే 4 భారతీయ నౌకలు హోర్ముజ్‌ను దాటాయి
- త్వరలో మరిన్ని నౌకలు రాబోతున్నాయి
- అఖిలపక్ష సమావేశంలో కేంద్రం వెల్లడి
- పార్లమెంటులో సమగ్రంగా చర్చించాలి: కాంగ్రెస్



**న్యూఢిల్లీ, మార్చి 25 మీడియా టుడే**

దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదని, వీటి సరఫరా పూర్తిగా నియంత్రణలోనే ఉందని కేంద్రం స్పష్టం చేసింది. ఇప్పటికే నాలుగు భారతీయ నౌకలు హోర్ముజ్ జలసంధిని దాటాయని, త్వరలో మరిన్ని నౌకలు రాబోతున్నాయని పేర్కొంది. ఇతర దేశాల నౌకలు ఆ మార్గాన్ని దాటలేని క్లిష్ట పరిస్థితుల్లో.. ఇది భారత్‌కు విజయమని అభివర్ణించింది. పశ్చిమాసియా పరిస్థితిపై కేంద్రం బుధవారం సాయంత్రం పార్లమెంట్ హౌస్ ప్రాంగణంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వల్ల భారత్‌కు ఎదురయ్యే సవాళ్లు, వాటిని ఎదుర్కోవడానికి సిద్ధం చేసిన కార్యాచరణను ప్రభుత్వం వివరించింది. దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, సామాన్యులపై ఎలాంటి భారం పడకుండా చూస్తామని భరోసా కల్పించే ప్రయత్నం చేసింది. పశ్చిమాసియాలో యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందనే దానిపై అనిశ్చితి ఉన్నప్పటికీ భారత్ అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లాగా భారత్ దళారీ (మధ్యవర్తిత్వం చేసే) దేశం కాదని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. అమెరికా-ఇరాన్ మధ్య చర్చలకు మధ్యవర్తిత్వం వహించడంలో పాకిస్థాన్ పాత్రపై విపక్షాలు ఆందోళన వ్యక్తం చేయగా ఆయన ఈ వ్యాఖ్య చేశారు. భారత్ దౌత్యపరమైన ప్రయత్నాలను ఎంతో చురుగ్గా చేస్తోందన్నారు. ఇంధనం, ఎరువులు, సరుకులకు ఎలాంటి ఇబ్బందీలేదని పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి చెప్పారు. కాగా, దేశంలో ఇంధన పరిస్థితి స్థిరంగానే ఉందన్న ప్రభుత్వ వివరణతో తాము ఏకీభవించడం లేదని కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ తెలిపారు. అఖిలపక్ష భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పశ్చిమాసియా సంక్షోభంపై పార్లమెంటు ఉభయసభల్లోనూ సమగ్ర చర్చ జరగాలని, కానీ ఈ అంశంపై ప్రభుత్వం సరైన హామీ ఇవ్వలేదని చెప్పారు.

## సీఎం రేవంత్ కేరళ పర్యటన రద్దు

**హైదరాబాద్, మార్చి 25 మీడియా టుడే**



సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం చేపట్టాల్సిన కేరళ పర్యటన అనివార్య కారణాల వల్ల రద్దయింది. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కోజికోడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారంలో రేవంత్ రెడ్డి పాల్గొనాల్సింది. వాస్తవానికి రాహుల్‌గాంధీ కోజికోడ్‌లో పర్యటించాలి. అయితే సోనియాగాంధీ అస్వస్థతకు గురవడంతో ఆయన రాలేకపోయారు. ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ స్థానంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సిందిగా కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రేవంత్‌రెడ్డిని ఆహ్వానించింది. దీంతో ప్రత్యేక విమానంలో వెళ్లి ప్రచారంలో పాల్గొని తిరిగి రావాలని రేవంత్ భావించారు. కానీ, సమయాభావం, ఇతరకారణాల వల్ల పర్యటన రద్దయింది.

# దద్దరిల్లిన ఇరాన్, ఇజ్రాయెల్!

- మరింత ఉధృతంగా పరస్పర దాడులు.. ఇరాన్‌లోని బుషెహర్ అణుప్లాంటుపై దాడి
- టెహ్రాన్‌లో నిరంతరాయంగా పేలుళ్లు
- భారీగా ప్రతిదాడులకు దిగిన ఇరాన్



**వాషింగ్టన్ మార్చి 25: మీడియా టుడే**

దాడులకు కొన్ని రోజులు విరామం ఇస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన మరుసటి రోజే ఇరాన్, ఇజ్రాయెల్ పేలుళ్లతో దద్దరిల్లాయి. పరస్పరం దాడులను మరింత ఉధృతం చేశాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తో పాటు ఇతర ప్రాంతాలపై ఇప్పటివరకు ఏకంగా 15 వేల బాంబులు వేసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌లోని టెల్అవీవ్ ఇతర నగరాలపై ఇరాన్ క్లస్టర్ వార్‌హెడ్ ఉన్న క్షిపణులతో విరుచుకుపడింది. అదే సమయంలో పశ్చిమాసియాలోని లక్ష్యాలపైనా దాడులు చేసింది. కువైట్ విమానాశ్రయంలో ఇంధన ట్యాంకులు ఎలిపోయి భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. మరోవైపు అమెరికా 82వ ఎయిర్‌బార్న్ డివిజన్‌కు చెందిన వెయ్యి మంది సైనికులను పశ్చిమాసియాకు తరలిస్తున్నట్టు అమెరికా రక్షణశాఖ అధికారులను ఉటంకిస్తూ రాయిటర్స్ కథనం ప్రచురించింది. ఇరాన్‌తో కాల్పుల విరమణపై చర్చలు జరుగుతున్న క్రమంలో బలగాల తరలింపు చర్చనీయాంశంగా మారింది.

# 'అమరావతి' కోసం అత్యవసర భేటీ!

- ఎల్లుండి అసెంబ్లీ ప్రత్యేక సమావేశం
- ఆంధ్రప్రదేశ్ రాజధానిగా గుర్తించాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం
- ఆమోదించాక కేంద్రానికి నివేదన

**అమరావతి మీడియా టుడే**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా శరవేగంగా అడుగులు పడుతున్నాయి. అమరావతిని రాజధానిగా గుర్తించాలని.. ఇందుకోసం రాష్ట్ర విభజన చట్టాన్ని సవరించాలని కేంద్రాన్ని కోరుతూ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించేందుకు రాష్ట్ర శాసనసభ శనివారం (28న) ప్రత్యేకంగా సమావేశం కానుంది. వాస్తవానికి అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ రాష్ట్ర విభజన చట్టంలో చేర్చాలని రాష్ట్రప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం ఇప్పటికే సానుకూలంగా స్పందించింది. కేంద్రం లేవనెత్తిన సందేహాలన్నిటినీ నివృత్తిచేస్తూ రాష్ట్రప్రభుత్వం అవసరమైన సమాచారాన్ని కూడా అందజేసింది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావే శాల్లోనే రాష్ట్ర విభజన చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికి వీలుగా మోదీ ప్రభుత్వం తాజాగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నుంచి ప్రత్యేక తీర్మానం కోరింది. సాధారణ పరిస్థితుల్లో అయితే రాష్ట్ర మంత్రిమండలి తీర్మానం సరిపోతుంది. కానీ భవిష్యత్‌లో సమస్యలు తలెత్తకుండా అంతా పకడ్బందీగా ఉండాలంటే అసెంబ్లీ తీర్మానం ఉంటే మంచిదని కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి సూచించడంతో ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంవో) నుంచి రాష్ట్రానికి సూచనలు అందడం.. 28న అసెంబ్లీని అత్యవసరంగా సమావేశపరచాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిపోయాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రోరోగ్ అయినందున మళ్లీ భేటీ కావాలంటే గవర్నర్ సమన్లు జారీ చేయాలి. అత్యవసర సమావేశానికి కనీసం మూడు రోజుల వ్యవధి ఉండాలి. దీంతో రాష్ట్రప్రభుత్వం బుధవారం ఆయనకు ప్రతిపాదన పంపడంతో ఆయన వెంటనే శనివారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి నోటిఫికేషన్ కూడా జారీచేశారు. 28న ఉదయం 11 గంటలకు సభ కొలువు తీరనుంది. అయితే శాసనమండలి సమావేశం ఉండదు. తీర్మానం ఆమోదానికి అసెంబ్లీ అయితే సరిపోతుంది. ఏదైనా బిల్లును ఆమోదించాల్సి ఉంటేనే మండలిని కూడా సమావేశపరచాల్సి ఉంటుంది.




**భవిష్యత్‌లో రాజధానిని మార్చకుండా..!**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను విడదీసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేశారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం విభజిత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే కొత్త రాజధానిని ఎంచుకోవాలి. సదరు చట్టంలోని సెక్షన్ 5లో 2014 జూన్ 2ను అపాయింటెడ్ డేగా నిర్ణయిస్తూ, రెండు రాష్ట్రాలకు పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే నిర్దేశిత పదేళ్ల కాలం పూర్తయింది. ఈలోపే ఏపీ ప్రభుత్వం కొత్త రాజధాని ఏర్పాటుచేసుకుంది. అయితే దానికి చట్టబద్ధత లేదని కొన్ని అపోహలున్నాయి. కానీ అది వాస్తవం కాదు. కొత్త రాజధాని ఏర్పాటు గురించి 2015 ఏప్రిల్ 23న జీవో 97 జారీ చేశారు. ఆ వెంటనే గెజిట్‌లోనూ ప్రచురించారు. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతాన్ని తెలుగువారి ఖ్యాతిని చాటేదిగా అమరావతి అని నామకరణం చేస్తున్నట్లు అందులో స్పష్టంగా ఉంది. ఇందులో శషభిషలకు తావులేదు. కానీ జగన్మోహన్‌రెడ్డి 2019లో ముఖ్యమంత్రి అయ్యాక అమరావతిపై విషం చిమ్మడం మొదలుపెట్టారు. రాజధాని నిర్మాణాన్ని నిలిపివేసి.. మూడు రాజధానుల పేరిట హైడ్రామా నడిపారు. అమరావతిని కేవలం శాసనసభకు మాత్రమే పరిమితం చేస్తూ విశాఖపట్నంలో కార్యనిర్వాహక రాజధాని పెట్టడానికి, కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు బిల్లు కూడా పెట్టారు. దానిని అసెంబ్లీ ఆమోదించినా శాసనమండలిలో బ్రేక్‌పడింది. అయితే అమరావతే రాష్ట్ర రాజధాని అని హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు రావడానికి ముందే జగన్ మూడు రాజధానుల బిల్లును అసెంబ్లీ నుంచి ఉపసంహరించుకున్నారు. 2024 ఎన్నికల్లో ఆయన ఓడిపోయాక వచ్చిన కూటమి ప్రభుత్వం.. రాజధాని విషయంలో మరింత అప్రమత్తమైంది.

## సీట్ల పెంపుతో దక్షిణాదికి నష్టమెలా?

### కాంగ్రెస్‌వి విభజన రాజకీయాలు

**హైదరాబాద్, మార్చి 25 మీడియా టుడే**

అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల సంఖ్య పెంపుతో దక్షిణాదికి జరిగే నష్టమేంటో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే తప్పేంటన్నారు. తెలంగాణలో 50శాతం సీట్లు పెంచొద్దని చెబుతున్నారా? అని ప్రశ్నించారు. 50 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు మహిళలంటే ద్వేషమని.. అందుకే వారి హయాంలో ఈ రిజర్వేషన్లను అమలు చేయలేదని ఆరోపించారు. ఈ మేరకు ఆయన కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. 'ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ పాచిక తమిళనాడు, కేరళలో పారడం లేదు. అందుకే దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని కొత్త డ్రామా మొదలు పెట్టారు?' అని ధ్వజమెత్తారు. ప్రాంతీయ అసమానతల పేరుతో దేశాన్ని విభజించాలనుకుంటున్నారా.. దేశభక్తి, జాతీయవాదం మీలో మచ్చుకైనా కన్పించవా అని నిలదీశారు. కాగా, దక్షిణాదికి అన్యాయంపై చర్చకు సిద్ధపడాలని ఎంపీ రఘునందన్‌రావు సవాల్ చేశారు. కాంగ్రెస్‌లోలా సీల్డ్‌కవర్‌లో సీట్ల పెంపు సంఖ్య ఉండదని ఎద్దేవా చేశారు.

### కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల పోరాట స్ఫూర్తితో

# యుద్ధోన్మాద, ఫాసిస్ట్ విధానాలపై ఉద్యమిద్దాం

### పిడిఎస్ యు,పి ఎల్ వై సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి




**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 25)**

రవి అస్తమించని బ్రిటిష్ వలస పాలనపై తిరుగుబాటు జెండాఎత్తి విప్లవాగ్ని రగిలించిన యువ కిషోరాలు షహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి డి ఎస్ యు ) – ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్) ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి మేకల కనకరావు లు మాట్లాడుతూ భారత దేశంలో సామ్యవాదం, సార్వభౌమాధికారం, లౌకికవాదం, సోషలిజం, సమసమాజాన్ని స్వప్నించిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అమరులై నేటికీ 95 ఏండ్లు గడుస్తుందని అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించి యుక్త వయస్సులోనే ఉరికంబాన్ని ముద్దాడిన యోధులని కొనియాడారు. బ్రిటిష్ పార్లమెంట్ పై పొగ బాంబులు విసిరి వెన్నులో వణుకు పుట్టించారని అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల సాహసం, తెగువ, త్యాగనిరతి, దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తి దాయకం అని అన్నారు. నాడు అనేకమంది యువకులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేస్తే నేటి యువత డ్రగ్స్, గంజాయి, మాదక ద్రావ్యాల మత్తులో మునుగుతూ ప్రశ్నించడం మర్చిపోయి జల్సాలకు అలవాటు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల పాదాసేవలో పడి కులం, మతం అంటూ విద్వేషాలు రెచ్చగొట్టే వారివెంటే ఉంటున్నారని అన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక యువతకు ఉద్యోగాలు లేవని, రైతు, కార్మిక చట్టాలు కార్పొరేట్ కు అనుకూలంగా మలచబడ్డాయాని అన్నారు. మహిళలకు రక్షణ లేదని, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయని తెలిపారు. మరోవైపు అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై దాడిని కొనసాగిస్తుంటే కేంద్ర ప్రభుత్వం కనీసం వ్యతిరేకించే పరిస్థితిలో కూడా లేదని వారన్నారు. ప్రపంచంలో అమెరికా సామ్రాజ్యవాద దాడులు, దేశంలో మోడీ ప్రభుత్వ ఫాసిస్ట్ విధానాలను నిరసిస్తూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు, పి వై ఎల్ నాయకులు కామల్ల శ్రీను, నగేష్, వల్లపుదాస్ నరేష్, నరహరి, గండు నగేష్, రాంబాబు, నవీన్, చరణ్, విజయ్, కళ్యాణి, సంతోష, ముత్తయ్య, భవ్య, మల్లేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నాచేపల్లి గ్రామంలో బహిరంగ సిలువ మార్గం నిర్వహించిన ఆర్ సి ఎం దీక్షపరులు





**నేలకొండపల్లి మార్చ్ 25 వీడియో టుడే**

నెలకొండపల్లి మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో బుధవారం ఆర్ సి ఎం దీక్షపరులు బహిరంగ సిలువ మార్గం నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు సిలువ శ్రమల గురించి తన అనుభవించిన పాటులను గురించి ఆర్ సి ఎం దీక్ష సభ్యులు నాచేపల్లి పురవీధులలో తిరుగుతూ యేసు ప్రభువు పడ్డ శ్రమలను గుర్తు చేసుకుంటూ దీక్ష స్వాములు ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరువు మాదారంవిచారణ ఫాదర్ తొండల ఫ్రాన్సిస్, డీకేన్ బ్రదర్. బ్రదర్స్. నాచేపల్లి ఆర్ సి ఎం చర్చి పంతులమ్మ కూరపాటి గోవర్ధనమ్మ.తాళ్లపల్లి అజయ్. దీక్ష సభ్యులు మోరు వీరబాబు. కూరపాటి నవీన్.జడ నాగరాజు,కూరపాటి శ్రీకాంత్. జయమ్మ.పూజిత. ఉమ.ఇనుకొండ లక్ష్మణ్ , కార్తీ ,కూరపాటి సురేష్ .రవిచంద్ర, తాళ్లపల్లి సువార్త. శ్రీకాంత్, తాళ్లపల్లి సామ్రాజ్యం.సంఘ పెద్దలు తాళ్లపల్లి ప్రకాశం, కూరపాటి ప్రసాదు, గుత్తికొండ సాగర్, కూరపాటి అశోక్, కూరపాటి శ్రీను, మోరు యోసేపు.గార రామారావు, తాళ్లపల్లి కోటేశ్వరరావు. రాణి. రమాదేవి,గుత్తికొండ తిరుపయ్య. సుగుణమ్మ, తుమ్మ కొమ్మ ప్రసాద్, జడ పద్మ. ఆర్ సి ఎం సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ యుద్ధోన్మాదం మోడీ వత్తాసుతో ప్రజలకు తీవ్ర నష్టం

### కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలో ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వాలు



**వరంగల్ జిల్లా, బ్యూరో మర్చి 25,మీడియా టుడే.**

నర్సంపేట:ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తీవ్ర విమర్శలు చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ (డోనాల్డ్ ట్రంప్) ఆదిపత్య ధోరణితో యుద్ధోన్మాదాన్ని ప్రోత్సహిస్తూ దేశాల మధ్య విభేదాలను పెంచుతున్నారని, అమాయక ప్రజల ప్రాణాలు బలవుతున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ అశాంతికి కారణమవుతున్న ఇటువంటి విధానాలకు భారత ప్రధాని నరేంద్ర మోడీ (నరేంద్ర మోడీ) ప్రభుత్వం వత్తాసు పలకడం తగదని అన్నారు.ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నర్సంపేట పార్టీ కార్యాలయంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గాదగోని రవి మాట్లాడుతూ, ఇరాన్--ఇజ్రాయిల్--అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధ పరిస్థితుల్లో అమాయక పౌరులు, మహిళలు, పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా చమురు, వాయువు కొరత పెరుగుతోందని పేర్కొన్నారు.అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్యవాద విధానాలు అనేక దేశాలను సంక్షోభంలోకి నెడుతున్నాయని, యుద్ధాలను ప్రేరేపిస్తూ ఆయుధాల వ్యాపారాన్ని కొనసాగిస్తున్నదని విమర్శించారు. ఇటువంటి పరిస్థితుల్లో యుద్ధాలను వ్యతిరేకించి బాధిత దేశాలకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వం విరుద్ధంగా వ్యవహరించడం దురదృష్టకరమని అన్నారు. దేశంలో వాయువు, చమురు ధరలు పెరుగుతున్న సమయంలో ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిన అవసరం ఉందని సూచించారు.ప్రపంచ శాంతి కోసం ప్రజలు ఏకమవ్వాల్సిన అవసరం ఉందని, ప్రజా వ్యతిరేక విధానాలను బట్టబయలు చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ఆర్థిక ప్రణాళికలు ఎన్నికల హామీలను విస్మరించి స్వార్థపూరిత ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందుతున్నాయని విమర్శించారు. ప్రజల ప్రాధాన్యతలకు తగిన కేటాయింపులు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజా వ్యతిరేక ఆర్థిక ప్రణాళికలను వ్యతిరేకిస్తూ, కార్మిక వ్యతిరేక కార్మిక చట్టాల అమలును నిరసిస్తూ ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, కన్నం వెంకన్న, మంద రవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు, నాగేల్లి కొమురయ్య, మాలోత్ సాగర్, ముక్కెర రామస్వామి, సుంచు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో అరుదైన ఆపరేషన్

### పిల్లికి సిజేరియన్ కుతూహలంతో

### తిలకించిన జంతుయజమానులు

**కోదాడ, మార్చి 25 (మీడియా టుడే)–:**

కోదాడ పట్టణం లో జంతు ప్రేమికులు ఒకరు పర్షియన్ జాతికి చెందిన మేలు జాతి పిల్లిని పెంచుకుంటున్నారు. అది సూడి మోయడంతో ఆనందంలో ఉన్న కుటుంబం అది ఇచ్చే పిల్లలకోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. 60 నుండి 65 రోజుల్లో రావలసిన పిల్లలు 65 రోజులు దాటినా రాకపోగా రేవు నుండి రక్తం రావడం గమనించారు. ఒకరోజంతా పిల్లలు వస్తాయని ఎదురు చూసినా రాకపోవడంతో వైద్యం కోసం ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకు వెళ్ళారు. పిల్లిని పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ కడుపులో పిల్లలు చనిపోయి ఉండవచ్చు అని, అలాంటి సందర్భాల్లో నే ఇలా రక్తం వస్తుందని, నిర్ధారణ కోసం ఎక్స్ రే తీయించి



చూడగా కడుపులో పిల్ల చనిపోయినట్లుగా తేలింది. చనిపోయిన పిల్ల బైటకు రావడానికి మందులు వాడినా ఫలితం లేకపోవడం తో తల్లిప్రా ణాలను రక్షించడానికి పిల్లికి సిజేరియన్ ఆపరేషన్ చేసి చనిపోయిన పిల్లి పిల్లను బైటకు తీశారు. ఆపరేషన్ అనంతరం తల్లి ఆరోగ్యంగా ఉండడంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న మున్నీ ( పెంపుడు పిల్లి) ప్రమాదం నుండి బైటపడడం తో యజమాని సంతోషం వ్యక్తం చేశారు.రెండు కిలోల బరువు కూడా కూడా లేని పిల్లికి పెద్దాపరేషన్ చేసి పిల్లను బైటకు తీసే వింతను జంతు యజమానులు ఆసక్తిగా తిలకించారు.చికిత్సా కార్యక్రమంలో సిబ్బంది రాజు, చంద్రకళ, సాగర్ పాల్గొన్నారు

## పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ బహూకరణ

### మాజీ సర్పంచ్ లింగబోయిన త్రిపురాంబ



**( మీడియా టుడే గరిడేపల్లి మార్చ్ 25 )**

పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించటం అభినందనీయం : ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ఈ రోజు ప్రాథమిక పాఠశాల పాత అప్పన్న పేట లింగనబోయిన రామకృష్ణ మరియు లింగనబోయిన సతీష్ కుమార్ గార్ల జ్ఞాపకార్థం మాజీ సర్పంచ్ లింగబోయిన త్రిపురాంబ పాఠశాలకు 12,000 విలువైన ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించటం అభినందనీయమని, చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిపాటి కవితా జానయ్య , పాఠశాల ఏఏపియస్ చైర్మన్ ఇంజమూరి గురవమ్మ, గ్రామ ఉప సర్పంచ్ మదర్,మాజీ సర్పంచులు ఎడపల్లి చంద్రారెడ్డి, గుడుగుంట్ల బిక్షం, డాక్టర్ అఖిల్ కిషోర్, గ్రామ కార్యదర్శి ప్రేమలత, ఉపాధ్యాయులు సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## యాక్సిడెంట్ కు గురైన కర్లపూడి కార్తికేయను పరామర్శించిన మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతేటి

**నేలకొండపల్లి మార్చ్ 25 మీడియా టుడే**



మద్దులపల్లి గ్రామానికి చెందిన కర్రపుడి కార్తికేయ ఇటీవల యాక్సిడెంట్ గురయ్యాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు గుంతెటి వీరభద్రం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ లు బుధవారం ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్తికేయ మద్దులపల్లి వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్.గుర్రాలపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కర్లపూడి భద్రకాళికుమారుడు.

## సత్య సాయిబాబాసేవాసమితి ఆధ్వర్యంలోచలివేంద్రంపర్పాటు




**నేలకొండపల్లి మార్చి 25 మీడియా టుడే**

ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సు లతో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని పొట్టి శ్రీరా ములు సెంటర్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని నేలకొండపల్లి గ్రామపం చాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ప్రారంభించారు. భక్తి భావంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సేలం వెంకటలక్ష్మి ప్రారంభించారు . ఈ సందర్భంగా సత్యసాయి బాబా ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణరియల్ఎస్టేట్ఏజెంట్స్. సంక్షేమసంఘం

### పాలేరు డివిజన్ అధ్యక్షుడిగా చిట్యాల సైదా బాబు నియామకం

**నేలకొండపల్లి మార్చి 25 వీడియో టుడే**




నేలకొండపల్లి మండల పరిధిలోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన చిట్యాల సైరబాబును. తెలంగాణ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ .సంక్షేమసంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పల్లెల శ్రీకాంత్ మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సైదా బాబు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ నన్ను పాలేరు డివిజన్ అధ్యక్షుడిగానియమించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపాడు. నన్ను నమ్మి నాకు ఈ పదవి ఇచ్చినందుకు నేను నిజాయితీగా పని చేస్తారని ఆయన చెప్పారు. రియల్ ఎస్టేట్ ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా నని ఆయన చెప్పారు సైదా బాబు చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా

- ఆయనతోపాటు ఆయన అభిమానులు కూడా పార్టీ పదవులకు, పార్టీకి రాజీనామా..
- గత 20 మాసాలుగా అసంతృప్తితో ఉన్న జీవన్ రెడ్డి..
- కాంగ్రెస్ పార్టీతో నలభై మూడు సంవత్సరాల సుదీర్ఘ అనుబంధానికి ముగింపు..
- పోరాడడం నాకు కొత్త కాదు..! కెసిఆర్ పైనే పోరాడాను..
- ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తే వారికి పదవులు..!
- కాంగ్రెస్ పార్టీ నాది అంటున్నావు ఎవడైనా అడ్డు వస్తే అడ్డంగా తొక్కుతా అంటున్నావ్..
- ఎంతమందిని ఇలా తొక్కుతావు..
- రాహుల్ గాంధీ విధానాలకు రాష్ట్రంలో తూట్లు పొడిచారు -భావోద్వేగానికి లోనైన జీవన్..



**జగిత్యాల మీడియా టుడే- మార్చి 25**

అందరూ ఊహించినట్టుగానే జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆయన ఈనెల 25న భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని ప్రకటించారు. అందులో భాగంగా ఈరోజు పట్టణంలోని బండారి గార్డెన్లో తన అభిమానులు, కార్యకర్తల నడుమ తన రాజీనామా ను ప్రకటించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984లో కాంగ్రెస్ పార్టీలో చేరాను. అప్పటినుండి జగిత్యాల నియోజకవర్గం ను కాంగ్రెస్ పార్టీ ఐక్యతకు చిహ్నంగా నిలిచింది. ఇదంతా కార్యకర్తల కృషి వల్లనే సాధ్యం. 1994 లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ 26 స్థానాలు మాత్రమే గెలిచింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగిత్యాల నియోజకవర్గం లో ఎల్ రమణ ఎంపీ గా ఎన్నిక కావడంతో ఉప ఎన్నిక జరిగింది. 50 వేల మెజార్టీతో గెలుపొందాను. ఒక ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి భారీ మెజారిటీతో విజయం సాధించడం అనేది మామూలు విషయం కాదు.అప్పటినుండి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాను. తెలంగాణ ఉద్యమ సమయంలో 2006, 2008 లో జరిగిన ఉప ఎన్నికలలో కెసిఆర్ పై పోటీ చేశా జగిత్యాల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యత వచ్చింది అది జగిత్యాల నియోజకవర్గం లో ఉన్న ఐక్యతకు చిహ్నం. 2014 ఎన్నికలలో కేసీఆర్ గాలిని తట్టుకొని నేను గెలవడం జరిగింది. 2018 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత 2019లో వచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉమ్మడి నాలుగు జిల్లాల ప్రజలు నాకు పట్టం కట్టారు. ప్రశ్నించే గుర్తుకే శాసనమండలిలో ఒంటరిగా పోరాడా.. దశాబ్ద కాలం పార్టీ కార్యకర్తలు నాయకులు అధికార పార్టీ అవినీతిపై పోరాడారు.2023 ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత కారణం గా .63 స్థానాలను గెలుచుకొని పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత ఎమ్మెల్యే అభివృద్ధి పేరుతో ప్రభుత్వంతో కలిసి పనిచేయడం ఎవరు ఆక్షేపించరు...! కానీ ఆయన పార్టీ అంతర్గత విషయాలలో జోక్యం చేసుకోవడం దేనికి..?ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని జగిత్యాల, రాయికల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నికలలో ఆశావాహులతో మాట్లాడి సభ్యుల పేర్లు ప్రతిపాదిస్తే దాన్ని వాయిదా వేశారు.. అందులో నా అనుచరుడు మారు గంగారెడ్డి పేరు సూచించా కానీ ఆయన ను నడిరోడ్డుపై హత్య చేశారు.. మార్కెట్ కమిటీ ఎన్నిక వాయిదా పడి ఉండకపోతే ఆయన బహుశా బ్రతికి ఉండేవాడేమో..? వారి కుటుంబానికి తీరని శోకం మిగిల్చారు. నేను మానసిక క్షోభ అనుభవిస్తున్నాను నన్ను సంశయనం పాటించాలి అంటున్నారు. నాపై వివక్ష చూపుతే నేను ఏం చేయాలి? నేను స్వతహాల్ని న్యాయవాదిని అయినా కూడా ప్రభుత్వ న్యాయ వ్యవహారాలలో నా సలహాలు కానీ సూచనలు కానీ తీసుకోవడం లేదు..! రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, తో పాటు పాంచ్ న్యాయ సూత్రాలకు తూర్పు పొడిచారు.. ఈ వయసులో నాకు ఈ కష్టం ఏమిటి..? సహచరుల వద్ద నన్ను అడుక్కునే స్థితికి తీసుకువచ్చారు. పదవులు కాదు ఆత్మగౌరవం ముఖ్యం.. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నాం..? నన్ను అణగదొక్కాలనే ఆలోచన ముఖ్యమంత్రి ఎందుకు...? ఎదిరించి పోరాడడం నాకు కొత్త కాదు .. కెసిఆర్ పైనే పోరాడాను.. నువ్వెంత.? నీతో అనగదొక్కించుకోవడం కన్నా పోరాడమే నాకు గౌరవం..! రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడవాలి అనుకున్న కానీ దాని నువ్వు తుంగలో తొక్కవు. కాంగ్రెస్ పార్టీ నాది అంటున్నాడు ఎవడైనా అడ్డువస్తే అడ్డంగా తొక్కుతానంటున్నావు..? ఎంతమందిని తొక్కుతావు..? నీ అడుగులకు మడుగులు వచ్చే వారికి పదవులు ఇస్తావా..? మున్సిపల్ ఎన్నికలలో పార్టీ జెండా మోసిన వారికి టికెట్ ఇవ్వమన్నాను దాన్ని పట్టించుకోలేదు..? అంటూ జీవన్ రెడ్డి ప్రసంగించారు. జీవన్ రెడ్డి తో పాటు దాదాపు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు మరియు కార్యకర్తలు వారికి ఉన్న వివిధ పదవులకు మరియు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు... ఈ సమావేశంలో దాదాపు నియోజకవర్గం వ్యాప్తంగానే కాకుండా జగిత్యాల జిల్లా నుండి ఆయన మద్దతుదారులు అభిమానులు తరలివచ్చారు..

# మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 25, 2026:**

జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని మహిళా సమాఖ్యల కొరకు చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయి డ్రగ్స్‌ని ర్మూలించాలి

**వెంటనేజాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యాలి - నూతన విద్యా విధానం 2020ని రద్దు చేయాలి**

**భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాటాలకు సిద్ధం కావాలి - డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి బొడ్డు మధు**









**నేలకొండపల్లి మార్చ్ 25 వీడియో టుడే**

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల పరిధిలోనిరాజేశ్వరం ముఠాపురం గ్రామాలలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ.దేశ విముక్తి కోసం సామ్రాజ్యవాద కసాయితనాన్ని సవాలు చేసి, మృత్యువును ముద్దాడిన విప్లవకారులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని మధు పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం విప్లవ పంథా ఎంచుకున్నారని, దానిని సాధించడానికి వారు చూపిన తెగువ, త్యాగం, ధైర్యం, సామ్రాజ్యవాద వ్యతిరేకత నేటి భారతదేశ విద్యార్థి, యువజన ప్రజలందరి హృదయాలలో చెరగని ముద్రవేసిందన్నారు.వారు వెదజల్లిన త్యాగాల విప్లవ పరిమళం నేటికీ స్ఫూర్తినిస్తూనే ఉందని, బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండి విద్యలో మతోన్మాదాన్ని.కాషాయి కరణాన్ని జొప్పించే ప్రయత్నం చేస్తుందని,అందులో భాగంగా నూతన విద్యా విధానం 2020 తీసుకువచ్చి పూర్తిగా ప్రాథమిక విద్యను పేద-మధ్య తరగతి విద్యార్థులకు దూరం చేసే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని మధుఅన్నారు .పాఠ్యపుస్తకాలలో స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల యొక్క చరిత్రను తీసివేస్తూ ఈ దేశ స్వాతంత్ర ఉద్యమానికి సంబ ంధం లేని వారి చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్పించే ప్రయత్నం చేస్తుందని ఆయన తీవ్రంగా ఆరోపించారు.నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, రోజురోజుకీ నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్నా.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను పట్టించుకునే పరిస్థితి లేదని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు .భవిష్యత్తులో శాస్త్రీయ విద్యా విధానం కొరకై భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి నిరుద్యోగులకు ఇవ్వాలని, జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు. భూక్య వనజ రాథోడ్.ఒక్కంతల ప్రతాప్. ముఠాపురం సర్పంచ్ ఏలూరు రామారావు, వార్డు మెంబర్ గుగులోతు వీరు ,జిల్లా కమిటీ సభ్యులు రాసాల నవీన్ ,చీర్ల చక్రి.డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు ఎలమద్ది లెనిన్, మండల నాయకులు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో బెజ్జంకి జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 25 :**

బెజ్జంకి శ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆలయ ధర్మకర్తలను కోరారు. ఆలయంలో ప్రతియేటా చైత్ర శుద్ధసప్తమి నుంచి చైత్ర బహుళ సప్తమి వరకు జరిగే ఈ బ్రహోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించాలన్నారు. ఏకశిలతో నిర్మితమైన ఈ ఆలయానికి ఎంతో ప్రాశస్యత ఉందని, కోరికలు తీర్చే ఇలవేల్పుగా భావిస్తూ భక్తులు ఈ జాతరకు కరీంనగర్, సిద్ధిపేట, హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచే కాకుండా నాగపూర్, నాందేడ్, గుల్బర్గా, ముంబాయి వంటి దూర ప్రదేశాల నుంచి భారీగా తరలి వస్తుంటారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు .విజయవంతంగా జాతర నిర్వహించేందుకు అందరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆకాంక్షించారు. అంతకు ముందు ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్ పూజారి,ధర్మకర్తలతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు. స్వామివారి కళ్యాణం, శకటోత్సవం, రథోత్సవాలకు హాజరు కావల్సిందిగా వారు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా



ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఆలయ పూజారి శేష మధుసూదనచారి, ధర్మకర్తలు బెజుగాం ప్రసాద్, గుబిరే చంద్రం, పొట్లపల్లి ప్రభాకర్, బోనాల మల్లేశం, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, పురుమ నారాయణరెడ్డి, ఐలేని మహేందర్ రెడ్డి, బుట్ల చంద్రప్రకాశ్, ఇస్కిల్లా ఐలయ్య, బోనగిరి శ్రీనివాస్, కొండ్ల ప్రకాష్, జంగిటి శంకర్, దొమ్మాటి శ్రీహరి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఖిలా వరంగల్‌లో ప్రజా పాలన ప్రగతి వైద్య శిబిరం

**ప్రజలకు ఉచిత వైద్య సేవలు విశేష స్పందన**



**వరంగల్,జిల్లా బ్యూరో మార్చి 25 మీడియా టుడే.**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ శిబిరాన్ని ప్రారంభించారు.డాక్టర్ హనుమకొండ సుధ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు పాల్గొని ప్రజలకు సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. పిల్లలు, స్త్రీలు, ఎముకలు, సాధారణ వ్యాధులు, కంటి మరియు దంత సమస్యలకు సంబంధించిన పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. మొత్తం 124 మంది రోగులకు వైద్య సేవలు అందించగా, 20 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు.డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీవిద్య, పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ ఆక్షిత, నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ ఐశ్వర్య, సాధారణ వైద్య నిపుణుడు డాక్టర్ కార్తీక్, దంత వైద్య నిపుణురాలు డాక్టర్ దివ్యరావు, ఎముకల వైద్య నిపుణుడు డాక్టర్ వంశీతో పాటు ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# అకాల వర్షం కురియడంతో నష్టపోయిన పంట నష్టాన్ని పరిశీలించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే : మార్చి 25**



సిరిసిల్ల జిల్లా, కొనరావుపేట మండలంలోని బౌసాయిపేట గ్రామంలో మంగళవారం కురిసిన అకాల వర్షానికి వడ్లు రాలి సుమారు 50% వరకు నష్టం వాటిల్లింది. గ్రామ రైతుల ఆహ్వానం మేరకు పంటను పరిశీలించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు దండు వినోద్ అనంతరం దండు వినోద్ మాట్లాడుతూ, అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారుట . ప్రతి ఎకరానికి రూ.20,000 నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజనకు తమ వంతు 49% వాటా చెల్లించకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బీమా చెల్లిస్తే సుమారు రూ.1500 కోట్లు ఖర్చవుతాయని భావించి, అప్పుడప్పుడు జరిగే పంట నష్టాలకు తక్కువ మొత్తంలో పరిహారం ఇచ్చి బాధ్యత నుంచి తప్పించుకోవాలనే తప్పుడు ఆలోచనతో వ్యవహరిస్తోందని అన్నారు.జిల్లా బాధ్యులుగా ఉన్న ప్రభుత్వ విప్ , వేములవాడ శాశన సభ్యులు ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు బర్కం రమేష్, పరశు రాములు, స్వామి తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 25, 2026:**

విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సౌకర్యాలను కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులు, అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. 8వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో పారిశుధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ, నివాస ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, రహదారులు, మురుగు కాలువలలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. లబ్ధిదారులు తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని, ఆ దిశగా అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం లంబడితండ (కె) గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలోని పల్లె దవాఖానను సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పారిశుద్ధ్య నిర్వహణ, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విదుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పెద్దనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామంలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 25, 2026:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ నిర్వహణలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.బుధవారం జిల్లాలోని జన్నారం మండలం పొనకల్ గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామంలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలు తీరును పరిశీలించి లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, సకాలంలో నీటిని అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం శ్రద్ధ వహించాలని తెలిపారు.



ప్రభుత్వం ఆసుపత్రిని సందర్శించి సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రామ్మోహన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్, మండల పంచాయతీ అధికారి జలంధర్, గృహ నిర్మాణ శాఖ ఎ.ఈ. లయకత్ అలీ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎ.ఈ. నందన్ వర్మ, పంచాయతీ కార్యదర్శి రాహుల్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం, ఉపాధి ప్రజల హక్కులుగా అమలు చేయాలి

## స్త్రీ సంఘటన జిల్లా సదస్సులో పిలుపు




**వరంగల్, జిల్లా బ్యూరో మార్చి 25:మీడియా టుడే.**

విద్య, వైద్యం, ఉపాధి ప్రతి ఒక్కరికీ హక్కులుగా అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ సంఘటన) నాయకులు పిలుపునిచ్చారు. పిఓడబ్ల్యు స్త్రీ సంఘటన వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేటలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో కూనూరు శోభ అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా స్త్రీ సంఘటన పత్రిక సంపాదకురాలు ఎం. లక్ష్మి, న్యాయవాది సునీత రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో శ్రామిక, మధ్యతరగతి కుటుంబాల మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, శారీరక, మానసిక హింసలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పితృస్వామ్య భావజాలం కారణంగా మహిళలపై వివక్ష, అణచివేతలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళలు హక్కులు లేకుండా తీవ్ర శ్రమ దోపిడీకి గురవుతున్నారని, కుటుంబాల ఆర్థిక భారం ఎక్కువగా మహిళలపైనే పడుతోందన్నారు. విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా పేద, మధ్యతరగతి ప్రజలు చదువు, వైద్యం కోసం అప్పుల పాలవుతున్నారని విమర్శించారు. నూతన ఆర్థిక విధానాల నేపథ్యంలో విద్య, వైద్య రంగాల్లో ప్రైవేటీకరణ పెరిగిందని, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు బలహీనపడ్డాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల మూసివేతతో బాలికల చదువుకు అంతరాయం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య సేవలు ఖరీదైనవిగా మారి పేద ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయని, ప్రైవేట్ ఆసుపత్రుల ఆధిపత్యం పెరిగిందని పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో సంక్షోభం, ఉపాధి లేమి, వలసలు మహిళల జీవితాలను దుర్భరంగా మార్చుతున్నాయని అన్నారు. ఉపాధి హామీ పథకంలో మార్పులు చేసి నిధులు తగ్గించడం వల్ల గ్రామీణ మహిళలు ఉపాధి కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల్లో మార్పుల పేరుతో కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని, మహిళల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని విమర్శించారు. వివిధ రంగాల్లో నిరుద్యోగం పెరుగుతుండటం వల్ల యువత భవిష్యత్తు అనిశ్చితంగా మారుతోందన్నారు. మహిళలపై పెరుగుతున్న హింస, అణచివేతలను ఖండిస్తూ సంఘటిత పోరాటాలు అవసరమని పిలుపునిచ్చారు. విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం ఉద్యమాలను బలపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మోడం శ్రీలత, నాయకులు లతక్క, కూనూరు శోభ, మమత, అనిత, బామండ్ల సంగీత, విజయ, పద్మ, కొమాల, కళ్ళేపు శ్రీజ, లలిత తదితరులు పాల్గొన్నారు.



# టెండర్ దారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి చెందిన పాత సామగ్రి వేలం పూర్తి

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



**నల్లగొండ, మార్చి 25 (మీడియా టుడే):**

జిల్లా పోలీస్ కార్యాలయంలోని మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి చెందిన ఉపయోగించకుండా కాలం చెల్లిన పాత టైర్లు, బ్యాటరీలు, ఆయిల్ డ్రమ్స్, ఇనుప విడి భాగాలు, ఇతర సామగ్రిపై బహిరంగ వేలం ప్రక్రియను టెండర్ దారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లా ఎస్పి నియమించిన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో వేలం ప్రక్రియను నిర్వహించడం జరిగింది. ఈ వేలం కార్యక్రమం పూర్తిగా నిబంధనలు, విధివిధానాలు పాటిస్తూ పారదర్శకంగా నిర్వహించబడినట్లు వెల్లడించారు. పోలీస్ శాఖకు సంబంధించిన పాత, ఉపయోగించరాని సామగ్రిని సరైన విధంగా నిర్వాహణ చేయడం, ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడం, శాఖలో శుభ్రత, సమర్థ నిర్వహణను కొనసాగించడం లక్ష్యంగా ఈ వేలం కార్యక్రమం చేపట్టినట్లు ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఎస్బి డిఎస్పి మల్లారెడ్డి, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, డిసిఆర్బి సీఐ శ్రీను మోటర్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సూరప్ప నాయుడు, వెల్ఫేర్ ఆర్ఐ సంతోష్, ఇతర అధికారులు సమక్షంలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.

# శాతవాహన కామర్స్ విభాగంలో డిజిటల్ పరివర్తన 2047 పై రెండు రోజుల జాతీయ సదస్సు

**డిజిటలైజేషన్లో యువత పాత్ర కీలకం**

**- ఆచార్య ఉమేశ్ - ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,**

**రోబోటిక్స్ ప్రగతికి అవసరం - ఆచార్య రవికుమార్ జాస్తి**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 25 :**

కరీంనగర్ పట్టణం లోని శాతవాహన విశ్వవి ద్యాల యంలో రెండు రోజుల సదస్సు “ట్రాన్స్ఫర్మేటివ్ రోల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ ఇన్ ది జర్నీ ఆఫ్ 2047” అని అంశం మీద విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ పరివర్తన వల్ల దేశము డిజిటల్ ఇండియా గా మారుతుందని దీనివలన వాణిజ్య వ్యాపార రంగాలలో గొప్ప మార్పు ప్రారంభమవుతుందని ఆర్థిక రంగంలో డిజిటల్ చెల్లింపుల వలన బ్యాంకింగ్ సేవలలో ఆధునిక మార్పులు వచ్చాయని, విద్యారంగంలో ఆన్లైన్ విద్యలో మార్పులు వచ్చాయని 2047 వరకు ఈ మార్పులు ఎన్నో రకాలుగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శాతవాహన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ డిజిటల్ పరివర్తన వలన గత పది ఏళ్లలో మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ఇండియా అనే నినాదంతో సాంకేతిక విషయాలన్నింటినీ కూడా సామాన్యుడికి అనుసంధానం చేస్తూ వికసితభారత్ నిర్మాణానికి పునాదులు వేస్తున్నామని, మానవ జీవితంలో డిజిటల్ సాంకేతికత ఒక అవయవంగా మారిపోయిందని, దానితో భారత ఆర్థిక వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావచ్చని ఈ రెండు రోజుల సదస్సు తన లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కీలక ఉపన్యాసకులుగా విచ్చేసిన ఆచార్య జాస్తి రవికుమార్ (ఆల్ ఇండియా కామర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ) మాట్లాడుతూ ఈ డిజిటలైజేషన్ వలన వాణిజ్య, ఉత్పత్తి రంగాలలో ఆధునాతనమైన సేవలు ఉత్పత్తులను అందించడం జరుగుతుందని 2020 నుండి 2030 వరకు అభివృద్ధికరమైన వసతులు వస్తున్నాయని 2040 వరకు అత్యంత వేగాన్ని అందుకొని 2047వరకు డిజిటల్ చెల్లింపులలో డేటా ఆధారిత నిర్వహణలో నైపుణ్యాలలో మార్పులు వస్తాయని దానిలో భాగంగా ప్రతి పౌరుడు డిజిటల్ అక్షరాస్యతను ఉపయోగిస్తారని తద్వారా డిజిటల్ సాంకేతికతను ఉపయోగించడం మాత్రమే కాకుండా దాన్ని సృష్టించే స్థాయికి చేరుకోవడమే మన లక్ష్యంగా ఉండాలని తెలియజేశారు. సదస్సు డైరెక్టర్, కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. హరికాంత్, మాట్లాడుతూ ఈ రెండు రోజుల సెమినార్ లో మొత్తం 130 వివిధ రాష్ట్రాల నుండి తమ పరిశోధన పత్రాలను సమర్పించడం జరిగిందని ఈ పరిశోధన పత్రాలని ఐఎస్ఎస్ఎన్ జర్నల్ మూడు భాగాలుగా విడుదల చేయడం జరిగిందని అన్నారు ఇలాంటి సెమినార్ల వలన వివిధ ప్రాంతాల్లో వివిధ అంశాల మీద పరిశోధన జరిగి ఆ విషయాలను సమాజానికి తెలియజేయడం ద్వారా పరిశ్రమలకు విశ్వవిద్యాలయాలకు మధ్యన ఒక బంధం ఏర్పడుతుందని ఈ సదస్సు వల్ల దేశం సాంకేతిక విప్లవం వైపు నడుస్తుందని తద్వారా అద్వితీయమైన మార్పులతో అభివృద్ధివైపు పరిగెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సెమినార్ కో కన్వీనర్స్ డాక్టర్ కె తిరుపతి, డాక్టర్ బి నరేష్, డాక్టర్ బి. పరుశురాములు వివిధ కళాశాలల ఆచార్యులు, పత్ర సమర్పకులు ,మేనేజ్మెంట్ అధ్యాపకులు డా. ఈ. మనోహర్ ,డా. ఎన్ వి శ్రీరంగ ప్రసాద్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాకాంత్ పరీక్షల నియంత్రణ అధికారి సురేష్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ ఎం మనోజ్ కుమార్ , సావిత్రి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనంతారంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

## సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా






**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే : మార్చి 25**
: ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలోని శ్రీ సీతారాముల శివాంజనేయ దేవస్థానంలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు . సర్పంచ్ వొల్లల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయం నుంచి గణపతి పూజలు,ప్రత్యేక హోమాలు నిర్వహించారు.వేద పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య గ్రానైట్‌తో రూపొందించిన ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు.ఈ సందర్భంగా గ్రామం మరియు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దర్శించుకున్నారు గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది. గ్రామానికి చెందిన అనుపురం రంగాచారి,ఎంకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు అనుపురం విశ్వరూప చారి- -అరుణ, అనుపురం భాస్కరాచారి -సురేఖ, అనుపురం షణ్ముఖ చారి-అనిత,అనుపురం అశోక చారి--వందనాలు కలిసి ధ్వజస్తంభాన్ని విరాళంగా అందజేశారు.వేద పండితులు చెరుకు పవన్ శర్మ, శేషం మురళీ మోహన చార్యులు,శ్రీహర్ష,శ్రీచక్ర ఆధ్వర్యంలో ప్రతిష్టాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు మహిళలు,హనుమాన్ మాలాధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సర్పంచ్ వొల్లల రజిత వెంకటేశం,ధ్వజస్తంభాన్ని విరాళంగా అందజేసిన దాతలను గ్రామస్తులు అభినందించారు.

# ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలి - కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఎల్లారెడ్డిపేటలో హౌసింగ్ మోడల్ హౌస్, గుండారంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే : మార్చి 25**
: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో హౌసింగ్ మోడల్ హౌస్ ను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల కింద ఎంపిక చేసిన పైలెట్ గ్రామం ఎల్లారెడ్డిపేట మండలం గుండారానికి చెందిన సిద్దాల అఖిల, కంకణాల శ్రీలత, ఇందిరాల మమత, లకావత్ సునీత ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు, ప్రజాప్రతి నిధులతో కలిసి పండుగ వాతావరణంలో ప్రారంభిం చారు. గృహ ప్రవేశం చేసి, లబ్ధిదారుకు శుభాకాంక్షలు తెలియజేశారు

**ఫిల్లర్ రూఫింగ్ తో ఖర్చు ఆదా**

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు వివిధ శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. 10 శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మోడల్ హౌస్ లో ఉష్ణోగ్రత కొన్ని డిగ్రీలు తగ్గించేందుకు, స్లాబ్ నిర్మాణ ఖర్చు తగ్గించేందుకు ఫిల్లర్ రూఫింగ్ విధానంలో పూర్తి చేయడాన్ని చూసి అభినందించారు రాష్ట్ర ప్రభుత్వం



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు ప్రభుత్వం సూచించిన ధరలోనే ఇండ్లను నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని, లబ్ధిదారులకు అన్ని రకాల సామగ్రి, పనివారు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు జిల్లాలో ఇప్పటిదాకా 777 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యాయని కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, ఎంపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయం అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - మారుతున్న సాంకేతికత కు అనుగుణంగా పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో పెట్టాలి**

**-నూతన భవనం, ప్రహరీగోడ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి.**


**-ఖమ్మం నగరం బస్ డిపో రోడ్ లోని డిస్ట్రిక్ లైబ్రరీ లో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
జిల్లా గ్రంథాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, పాఠకులకు, విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం స్థానిక బస్ డిపో రోడ్ లోని జిల్లా గ్రంథాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైబ్రరీ ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు భవనం, చుట్టూ ప్రహరీగోడ, టాయిలెట్ల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నిర్మితమవుతున్న నూతన రెండు అంతస్థుల భవనంతో పాటు విద్యార్థులకు, అభ్యర్థులు, పాఠకులకు కావాల్సిన వసతుల ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనుసంధానంగా ప్రహరీ గోడ, గేట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రంథాలయంలోని రీడింగ్ రూమ్ లలో తిరుగుతూ కావాల్సిన వసతుల అవసరాలను కలెక్టర్ గుర్తించారు. అక్కడ ఉన్న పాఠకులతో, పోటీ పరీక్షలకు సిద్దం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలి, ఏమైనా అవసరాలు కావాలా వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,**
యుద్ధ ప్రాతిపదికన లైబ్రరీ అదనపు భవనం, నిర్మాణ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు. అభ్యర్థులు, విద్యార్థులకు అనువైన అధునిక వసతులతో చేపట్టిన నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించి ప్రతి సంవత్సరం అప్ డేట్ అయిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, ఎప్పటికప్పుడు పాతవి మార్చాలని, పాఠకులు యువకులతో చర్చించి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ప్రతి విభాగం వారీగా అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు. గ్రంథాలయంలో వివిధ రకాలైన పుస్తకాలు అన్ని రంగాల్లో రాణించే విధంగా కృషి చేసేందుకు దోహదపడుతాయని అన్నారు. కొత్త రకం ఛాలెంజ్ తో ప్రాక్టికల్ లర్నింగ్ ద్వారా ఆలోచన శక్తి పెంపొందించి పోటీ పరీక్షలకు ఉపయోగపడుతాయని తెలిపారు. లైబ్రరీ లోని పలు వార్తాపత్రికలు, సాహిత్యంతో విజ్ఞానాన్ని పొందవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా విద్యార్థులు, యువత గ్రంథాలయాల సేవలను ఉపయోగించుకుని తమ భవిష్యత్తును గమ్యాలను చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు, యువత విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా, అదే సమయాన్ని గ్రంథాలయంలో గడపడం ద్వారా కొత్త కొత్త విషయాలు, విజ్ఞానం పెంచుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది భాస్కర్ రావు, అఖిల్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి పిఎంపి అనుభవ వైద్యుల సంఘం అధ్యక్షుడిగా గోనె గోవర్ధన్ ఎన్నిక



**మందమర్రి మీడియా టుడే మార్చి 25 2026:**
ఆర్ఎంపి పిఎంపి అనుభవ వైద్యుల సంఘం అధ్యక్షుడిగా గోనె గోవర్ధన్ ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మందమర్రి దొరల బంగ్లా ఏరియాలోని ఆర్ఎంపి సంఘం భవనంలో బుధవారం రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. సభ్యులందరూ అధ్యక్షునిగా గోనె గోవర్ధన్ ప్రధాన కార్యదర్శిగా అడ్డూరి సాంబమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వారికి ధ్రువ పత్రాలను అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పనిచేస్తున్న ఆర్ఎంపి పిఎంపి ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, 24 గంటలు వారికి అందు బాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అధ్యక్షునిగా ఎన్నుకొని బాధ్యతను పెం చారని సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపి లు కట్ల శ్రీనివాస్. చింతల పోశం. మంద తిరుమలరెడ్డి. గాజుల శంకర్. ఏ లక్ష్మణ్. గోనె సత్యం శ్రీనివాస్. రాజు దాము గోనే శ్రీనివాస్. విజయ్ శర్మ మతిన్ ఖాన్ కాన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ డీజిల్ ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయి

## -పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 25 :**
పశ్చిమ ఆసియాలో నెలకొన్న ప్రస్తుత యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందంటూ వస్తున్న వార్తలపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ స్పందించారు. ఈ మేరకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ ప్రకటన విడుదల చేశారు.?కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడినంత పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు.?ఇంధన సరఫరా వ్యవస్థ ఎప్పటిలాగే సక్రమంగా కొనసాగుతోంది.ఎక్కడా ఎటువంటి కొరత లేదు..?సోషల్ మీడియాలో లేదా ఇతర మార్గాల్లో వచ్చే తప్పుడు సమాచారాన్ని, పుకార్లను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. కొరత ఏర్పడుతుందనే భయంతో అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేయవద్దని, ఇళ్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని కమిషనర్ హెచ్చరించారు.?ప్రజలు శాంతంగా ఉండాలి: ప్రభుత్వం మరియు పోలీస్ యంత్రాంగం ఇచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలి. అత్యవసర పరిస్థితులు ఏవీ లేవు, కావున ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సీపీ హెచ్చరించారు.

# ఊట్లపల్లిలో గడువు ముగిసిన కూల్ డ్రింక్స్ కలకలం

**అపోహలకు చెక్ పెట్టిన సర్పంచ్ సత్యం లక్ష్మి కుమారి,ఉపసర్పంచ్ సాధు జోషి**

**అమ్మకం జరగలేదని స్పష్టం చేసిన అధికారులు**




**అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు ,మార్చి25 మీడియా టుడే)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి పంచాయతీలో గత రెండు రోజులుగా కూల్ డ్రింక్స్‌పై వస్తున్న వార్తలు గ్రామంలో కలకలం రేపాయి.గడువు ముగిసిన కూల్ డ్రింక్స్ అమ్ముతున్నారనే ప్రచారం కారణంగా కొంతమంది అనారోగ్యానికి గురయ్యారని సమాచారం వెలువడడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది.ఈ విషయంపై వెంటనే స్పందించిన సర్పంచ్ సత్యం లక్ష్మి కుమారి, ఉపసర్పంచ్ సాధు జోషి, పంచాయతీ సెక్రటరీ రజిని,పాలకవర్గ సభ్యులు గ్రామంలోని అన్ని కూల్ డ్రింక్ దుకాణాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు.ప్రతి దుకాణంలో ఉన్న వాటర్ బాటిళ్లు, కూల్ డ్రింక్స్‌పై ఎక్స్పైరీ తేదీలను పరిశీలించారు.తనిఖీలలో ఎక్కడా గడువు ముగిసిన ఉత్పత్తులు అమ్ముతున్నట్లు తేలలేదని ,ఈ వార్తలు కేవలం అపోహలేనని అధికారులు స్పష్టం చేశారు. దీంతో గ్రామ ప్రజల్లో నెలకొన్న ఆందోళన తొలగి ప్రశాంత వాతావరణం నెలకొంది.ఆహార భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని దుకాణదారులకు అధికారులు సూచించారు. అలాగే వినియోగదారులు కూడా కొనుగోలు చేసే ముందు గడువు తేదీని పరిశీలించాలని అవగాహన కల్పించారు.భవిష్యత్తులో ఇటువంటి అపోహలు వ్యాప్తి చెందకుండా గ్రామ ప్రజలు నిజమైన సమాచారం తెలుసుకుని మాత్రమే ప్రచారం చేయాలని పంచాయతీ అధికారులు విజ్ఞప్తి చేశారు.అవసరమైతే మరిన్ని తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.

# అంగన్వాడి కేంద్రాలను గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి

**కౌన్సిలర్ విజయ కుమారి**

**అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి సమీక్ష సమావేశం**



**మీడియా టుడే మధిర:**
గర్భిణీలు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని 20వ వార్డు కౌన్సిలర్ బొల్లెద్దు విజయకుమారి సూచించారు. బుధవారం అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి కుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రెండు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా పౌష్టికాహారని అందించాల్సిన బాధ్యత తల్లులపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కుమారి, విజయకుమారి ,ఆర్పీ మాధవి, ఆశ వర్కర్ విజయలక్ష్మి, గర్భిణీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు

# దళారుల దోపిడీకి రైతులను బలి చేయవద్దు

**పంట కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి**

**షరతులు లేకుండా రైతుల వద్ద పంట మొత్తాన్ని ఖరీదు చేయాలని సిపిఎం డిమాండ్**



**మీడియా టుడే మధిర:**

దళారులు దోపిడీకి రైతులను బలి చేయకుండా రైతులు పండించిన ధాన్యం మొక్కజొన్న పంటను మార్క్ హెడ్ ద్వారా కొనుగోలు చేయాలనివెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు,రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వేల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మండల కేంద్రమైన ఎర్రుపాలెం తాసిల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరావు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గోపాల్ రావు రైతు సంఘం నాయకులు వీరయ్య మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పాలని ప్రశ్నించారు,దానికి ఎటువంటి షరతులు లేకుండా రైతులు పండించిన పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు,మొక్కజొన్న ఎకరానికి 27 క్వింటాలు మాత్రమే కొంటామనే నిబంధనను ఉపసంహరించుకోవాలని, మొక్కజొన్న, వరి ధాన్య రైతులు వద్ద పంట మొత్తం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని సంచులు, పట్టాలు, ట్రాన్స్పోర్టు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నెలల తరబడి రాత్రి పగలు రైతులు కొనుగోలు కేంద్ర వద్ద పడిగాపులు కాసే దుస్థితి రాకుండా చూడాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అవి పునరావతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాంటాలను వెంటనే వేసి లారీలసమస్య తలెత్తకుండా కుంటి సాకులు చూపెట్టకుండా ముందుగానే లారీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ట్రాన్స్పోర్ట్ చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ అమౌంటుతో పాటు వారం రోజుల్లో రైతులఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి స్థానిక తహసిల్దార్ మన్నె ఉషా శారద, వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసాల జార్జి టెన్షన్, కన్నెబోయిన శ్రీనివాసరావు,నల్లమోతు హనుమంతరావు, షేక్ లాల, దూదిగం బసవయ్య, లగడపాటి అప్పారావు, మందడపు ప్రభాకర్ ,కూడెల్లి నాగేశ్వరరావు, తాళ్లూరు వెంకటనారాయణ,గౌరాజు రాములు,నక్క పుల్లారావు, వెంకటేశ్వరరావు,పొట్టేటి వెంకటనారాయణ తలపురెడ్డి సీతారెడ్డి,కోల రాములు, వెంకటనారాయణ,బోజెడ్ల శ్రీను రైతులు తదితరులు పాల్గొన్నారు

# డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు

**ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి**

**నేలకొండపల్లి మార్చ్25 మీడియా టుడే**



నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్నవిద్యార్థులకు ఇక నుంచి ముఖ గుర్తింపు హాజరు (ఎస్ఆర్ఎస్) అమలు చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి అన్నారు. కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఆదేశాల మేరకు కళాశాలలో 'ఎస్ఆర్ఎస్'ను ప్రారంభిస్తున్నట్లు ఆమె చెప్పారు. దీని కోసం టీజీ సీసీఈ అటెండెన్స్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా విద్యార్థులందరూ కళాశాల కార్యాలయంలో తమ వివరాలననమోదుచేసుకోవాలన్నారు.ఇప్పటి నుండి విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు (ఎస్ఆర్ఎస్) మాత్రమే ఉంటుం దన్నారు. విద్యార్థులందరూ తమ పేర్లను విధిగా నమోదు చేయించుకొని క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలన్నారు.

# స్వర్ణనంది అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

**ఉగాది పురస్కార విజేతలను సన్మానించిన ఎంఈఓ**

**మీడియా టుడే మధిర:**



ఉగాది పండుగ సందర్భంగా మొగిలి అండ్ ఎన్ ఎస్ ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 22న ఖమ్మంలో నిర్వహించిన స్వర్ణ నంది ఉగాది పురస్కార వేడుకలలో ఎర్రుపాలెం మండలం భీమవరం ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయులు చెరుకుపల్లి నాగేశ్వరావు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నరాల సాంబశివరెడ్డి స్వర్ణ నంది ఉగాది పురస్కారాలు అందుకున్నారు. ఉగాది పురస్కారాలు అందుకున్న ఇరువురు ఉపాధ్యాయులను బుధవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండల విద్యాధికారి బి మురళీమోహన్ మాట్లాడుతూ బహుముఖ ప్రతిభావంతులైన ఇద్దరు ఉపాధ్యాయులకు స్వర్ణనందులు రావడం గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో మామునూరు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్యాంబాబు, భీమవరం ప్రధాన అధ్యాపకులు చెరుకుపల్లి ఉపేందర్, మండల స్పోర్ట్స్ అధికారి జమలయ్య పాల్గొని వారికి అభినందనలు తెలిపారు

# సమన్వయంతో డ్రగ్స్ నియంత్రించాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్ - మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 25**

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో డ్రగ్స్ ను నియంత్రించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. డ్రగ్స్ , మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు 14416 ఆన్లైన్ ద్వారా 24లౌ7 "టెలీ మానస్ " సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. మానసికంగా ఇబ్బంది పడే వారికి ఫోన్ ద్వారా కౌన్సెలింగ్ ఇస్తారని తెలిపారు.డ్రగ్స్, మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ షాప్ లలో తనిఖీ చేయాలని సూచించారు మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించాలని, డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ రజిత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఈఓ శరత్ కుమార్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, వ్యవసాయ, డ్రగ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా చర్యలు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - -సాగు లాభసాటి చేసేందుకు సహకార సంఘాలు కృషి**

**పాల ఉత్పత్తి, చేపల పెంపకం వంటి వ్యవసాయ అనుబంధ రంగాలు ప్రోత్సహించాలి.**

**-జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 128వ మహాజన సభ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**




రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.బుధవారం నిర్వహించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 128వ మహాజన సభ సమావేశంలో పిఐసి అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.పిఐసి అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా అందించే వివిధ రకాల రుణాలను వినియోగిస్తూ రైతులు ఎలా ఆర్థికంగా మంచి స్థితికి చేరుకోవచ్చు అనే అంశంపై అవగాహన కల్పించడం కీలకమని తెలిపారు. సాగు యాంత్రీకరణకు రుణాల పంపిణీ పెంచాలని, దీనివల్ల అధిక సంఖ్యలో పంట పండి రైతులకు లాభం చేకూరుతుందని కలెక్టర్ అన్నారు.రైతులకు వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం, చేపల పెంపకం వంటి వివిధ వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా ఆదాయం సంపాదించు కోవడంపై సహకార సంఘాలు ప్రోత్సహించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రైతులకు సంబంధించి వివరాల నమోదులో పొరపాట్లు జరగడం వల్ల రైతులకు నష్టం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ తెలిపారు. సహకార సంఘాలలో రైతుల వివరాలు నమోదు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల వివరాల నమోదులో జరిగిన పొరపాట్లను 15 రోజులలో సవరించాలని లేని పక్షంలో చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు మంజూరు చేసిన రుణాల రికవరీ పై వ్యవసాయ సహకార సంఘాలు దృష్టి సారించాలని, రైతులు స్వచ్ఛందంగా రుణాల చెల్లింపులు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు ఉత్పత్తులు తయారు చేసే స్థాయికి చేరుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. రైతులు బలోపేతం కావడం వల్ల మన సహకార సంఘాలు బలోపేతం అవుతాయని, లాభసాటిగా వ్యవసాయం మారుతుందని అన్నారు.అంతకుముందు కలెక్టర్, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డిసెంబర్, 2025క్వార్టర్ అంతానికి సాధించిన ప్రగతి, వివిధ అంశాలలో బ్యాంక్ పురోగతి పై అధికారులతో సమీక్షించారు. పిఏసిఎస్ ల బలోపేతం, రైతుల సంక్షేమం దిశగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం ఎల్. సుజిత్ కుమార్, టీఎస్ సిఏబి డిజిఎం కె. రవికాంత్ రెడ్డి, జిల్లా సహకార అధికారి జి. గంగాధర్, ఖమ్మం డిసిసిబి సిఇఓ వెంకట ఆదిత్య, భద్రాద్రి కొత్తగూడెం డిసిసిబి సిఇఓ శ్రీనివాస్, పిఏసీఎస్ అధ్యక్షులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పాలకుల వివక్ష కు వ్యతిరేకంగా

**-కదంతొక్కిన కలం కార్మికులు - ఐఅండ్ పీఆర్ కమీషనరేట్ ముట్టడి**

**-జర్నలిస్టుల ర్యాలీ, ధర్నాతో దద్దరిల్లిన సమాచార భవన్ -విజయవంతంగా ఛలో హైదరాబాద్**

**-వివక్ష విడనాడకపోతే రాష్ట్రవ్యాపిత ఆందోళన- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**

**హైదరాబాద్,మార్చి 25:**



జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్" కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా, నిధులు కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతంఇవ్వలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడు జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులుఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఫెడరేషన్ రాష్ట్ర కో– కన్వీనర్లు బండి విజయకుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపూరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జగదీశ్వర్ ,కృష్ణమాచారి, ఎర్రమిల్లి రామారావు, రాష్ట్ర నాయకులు కే. పాండురంగారావు, పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ రఫీ, పద్మనాభరావు, ఉమా మహేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి, కో– కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్, సంతోష్, బ్రహ్మం,మహిళా నాయకులు సాజిదా, మంజులారెడ్డి, శివపార్వతి, సుస్మిత, తీగవరపు శాంతి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.

## పైల మల్లారెడ్డి సహకారంతో వీధిలైట్లు అందజేత



**వలిగొండ మార్చి 25 మీడియా టుడే**

మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన ఎన్నారై డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి సాధన యు ఎస్ ఏ గ్రామ అభివృద్ధిలో భాగంగా అడిగిన వెంటనే 2 లక్షల రూపాయల సొంత నిధులతో గ్రామంలో వీధి స్తంభాల కు 150 ఎల్ఈడి లైట్లు అందజేయడం జరిగింది అనంతరం గ్రామ పంచాయతీ తరుపున గ్రామ సర్పంచ్ పైళ్ల సంధ్యా రాణి ఉపేందర్ రెడ్డి గ్రామ పెద్దలు గ్రామస్తులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చెక్ బౌన్స్ కేసులో నిందితురాలికి పది లక్షల జరిమానా

**కోదాడ మార్చి 25 (మీడియా టుడే)–:**

కోదాడ పట్టణంలోని మొదటి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు చెక్ బౌన్స్ కేసులో బుధవారం తీర్పు వెలువరించింది. నిందితురాలు కొప్పుల కామేశ్వరమ్మ (భర్త అరె రవీందర్ రెడ్డి)కి రూ. 10 లక్షల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు. మునగాల మండలం నర్సింహాపురానికి చెందిన వేమూరి సత్యనారాయణ వద్ద 2017లో కామేశ్వరమ్మ రూ. 5 లక్షలు అప్పుగా తీసుకున్నారు. తిరిగి చెల్లించే క్రమంలో ఇచ్చిన చెక్కు బౌన్స్ కావడంతో బాధితుడు కోర్టును ఆశ్రయించారు. ఫిర్యాదుదారుని తరపున న్యాయవాది డి. నాగార్జున రావు వాదనలు వినిపించారు. తీసుకున్న మొత్తానికి రెట్టింపు (పది లక్షలు) చెల్లించాలని, లేనిపక్షంలో నాలుగు నెలల జైలు శిక్ష అనుభవించాలని జడ్జి ఆదేశించారు.

## గిరిజన, బంజారా నాయకుల ముందస్తు అరెస్టులు హేయమైన చర్య



**కోదాడ, మార్చి 25 (మీడియా టుడే)–:**


గిరిజన, బంజారా నాయకుల ముందస్తు అరెస్టులు హేయమైన చర్య అని లంబాడి హక్కుల పోరాట సమితి , ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి భూక్యా కోట్యా నాయక్ విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్లో ఉన్న సబ్సిడీ నిధుల విడుదలకు హైదరాబాద్ లోని గిరిజన సంక్షేమ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన గిరిజన సంఘాల జేఏసీ నాయకుల అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీల ప్రకారం అనేక సంక్షేమ పథకాలను మాకు చేరే విధంగా చర్య తీసుకోవాలని కోరారు. హైదరాబాద్ లో సేవాలాల్ మహారాజ్ విగ్రహావిష్కరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు భూక్యా రవినాయక్ ను ముందస్తు అరెస్టు చేసి కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉంచడాన్ని ఖండించారు.

## కష్టాల్లో ఉన్న లక్ష్మమ్మకు అండగా నిలిచిన ఏజేఆర్

**వలిగొండ మార్చ్ 25 మీడియా టుడే**

పట్టణ కేంద్రానికి చెందిన తోట లక్ష్మమ్మ గత కొంతకాలంగా రెండు కిడ్నీల సమస్యతో తీవ్రంగా బాధపడుతున్నారు.రోజూ కష్టపడి పని చేస్తేనే గడిచే ఆ కుటుంబం, ఇప్పుడు ఆమె అనారోగ్యంతో పూర్తిగా కుదేలైంది.అద్దె ఇంట్లో నివసిస్తున్న ఈ కుటుంబానికి,లక్ష్మమ్మ పనిచేయలేని పరిస్థితి రావడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఈ విషయం తెలిసిన వెంటనే ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి లక్ష్మమ్మ నివాసానికి వెళ్లి,ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వారి కుటుంబ పరిస్థితి చూసి కదిలిపోయిన ఆయన, వెంటనే చికిత్స ఖర్చుల కోసం వెంటనే 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయనికి స్థలం కేటాయించాలని వినతి




**జగిత్యాల మీడియా టుడే – మార్చ్ 25**

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయనికి స్థలం కేటాయించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన జిల్ల కాంగ్రెస్ అధ్యక్షులు గజేంగి నందయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్దకాలం గా కాంగ్రెస్ పార్టీ ప్రజల కొరకు పని చేస్తుందని ఆయన ఇప్పటివరకు పార్టీ కి సొంత భవనం లేకపోవడం బాధాకరం అని త్వరలోనే పార్టీ కి భవన నిర్మాణం చేస్తామని కలెక్టర్ గారు సానుకూలం గా స్పందించారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు..

### చిన్న మున్సిపాలిటీలపై వివక్షా విధానమా,టాక్స్

# రాయితీ జీవో వెంటనే జారీ చేయాలి

### -కౌన్సిలర్ మహమ్మద్ షాహిద్ డిమాండ్



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 25**

ప్రతి ఆర్థిక సంవత్సరం మార్చిలో టాక్స్ వసూలు సందర్భంగా గత ప్రభుత్వాలు ప్రజలకు ఉపశమనం కల్పిస్తూ టాక్స్ ఎరియర్స్‌లో 90శాతం వరకు మాఫీ చేసే ఆనవాయితీ పాటించేవని మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ మహమ్మద్ షాహిద్ అన్నారు.నేడు ప్రభుత్వం ఈ పద్ధతిని పూర్తిగా నిలిపివేసి, గత సంవత్సరం ఎరియర్స్ చెల్లించడానికి కేవలం ఐదు రోజుల గడువు మాత్రమే ఇచ్చి ప్రజలకు ఇబ్బంది కలిగించిందని ఆయన విమర్శించారు .జిహెచ్ఎంసిలో మూడు నెలలుగా రాయితీలు కల్పిస్తూ పన్ను చెల్లించేశీదుకు వెసులుబాటు కల్పించిందని అన్నారు. +ఎవీజ మాదిరిగా చిన్న మున్సిపాలిటీలకు జీవో వర్తింప జేయాలని అన్నారు.ఈ సంవత్సరం కూడా 90శాతం ఎరియర్స్ మాఫీపై ఎలాంటి జీవో విడుదల కానప్పటికీ, జిహెచ్ఎంసి పరిధిలో మాత్రం మూడు నెలలుగా రాయితీలతో వసూళ్లు కొనసాగుతున్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. చిన్న మున్సిపాలిటీలకు ఒక విధానం,పెద్ద మున్సిపాలిటీలకు మరో విధానం అమలు చేయడం ప్రభుత్వం చూపుతున్న ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.వ్యాపార సముదాయాలు, దుకాణాలు టాక్స్ చెల్లించకపోతే తాళాలు వేస్తామనే బెదిరింపులకు విచ్చేయడం సమంజసం కాదని అన్నారు.మున్సిపాలిటీ పరిధిలో చాలామంది ఇంటి పన్నుల కంటే వాటిపై పడుతున్న ఇంట్రెస్ట్ అధికంగా ఉండి ప్రజలు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని ప్రజలకు వ్యాపారులకు టాక్స్ చెల్లించేందుకు మానవతా దృక్పథంతో వారికి తగిన గడువు ఇవ్వాలని షాహిద్ డిమాండ్ చేశారు.జిహెచ్ఎంసి తరహాలోనే చిన్న మున్సిపాలిటీలకు కూడా రాయితీ జీవో వెంటనే జారీ చేయాలని ఆయన ప్రభుత్వం, మున్సిపాల్ అధికారులను కోరారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీతో కేసులను పరిష్కరించుకోండి : జిల్లా ఎస్పీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 25**

ఈనెల 28వ తేదీ శనివారం రోజున నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు ఈ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ వివాదాలు,ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వహణ కేసులు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చిన్న చిన్న పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడదగిన కేసులను సులభంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. జ్యుడీషియల్ శాఖ అందించిన ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలని సూచించారు. జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు మరియు ఇతర సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారికి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ కుదిరేలా అవగాహన కల్పిస్తారని తెలిపారు. కాబట్టి తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని భావించే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు

# సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ధర్మారం సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల(బీఆర్సీ) తయారీ కేంద్రం ప్రారంభం



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే : మార్చి 25**

రైతులు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం ధర్మారంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల తయారీ కేంద్రంలో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సేంద్రియ ఉత్పత్తుల తయారీ కేంద్రంలో కషాయాలు, సేంద్రియ ఎరువు అలాగే తయారీ విధానం పశువుల పెంపకం ఇతర అంశాలను కలెక్టర్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు రైతులకు మద్దతుగా నిలుస్తున్నాయని తెలిపారు జిల్లాకు 9 బయో ఇన్ ఫుట్ రిసోర్స్ సెంటర్(బీఆర్సీ)సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు తయారీ కేంద్రాలు) మంజూరు చేసిందని వెల్లడించారు. ఒక్కో కేంద్రానికి లక్ష రూపాయలు అందజేసిందని తెలిపారు. ఆయా కేంద్రాల్లో సేంద్రియ ఎరువులు, కషాయాలు ఆవు పేడ ఇతర పదార్థాలతో సిద్ధం చేసిన వాటిని రైతులు సాగులో వినియోగించుకునేందుకు తోడ్పాటు అందించేందుకు ఈ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు రైతులు తమ పరిధిలోని సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తి తయారీ కేంద్రాలు సందర్శించి సాగులో ఆయా ఉత్పత్తులను వినియోగించాలని సూచించారు రైతులకు వ్యవసాయ శాఖ ఆర్థికంగా భరోసా ఇస్తుందని తెలిపారు. దీంతో నేలకు పర్యావరణానికి ఎంతో మేలు అని కలెక్టర్ వివరించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు

# రామనవమి, పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు

### ఎస్పీ రోహిత్ రాజు- 2000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు.

### భక్తుల సౌకర్యార్థంాు= కోడ్, ఆన్‌లైన్ లింక్ ఏర్పాటు






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మార్చి25(మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ,మిథిలా స్టేడియంలో ఈ నెల 27న జరగనున్న శ్రీరామనవమి, 28న జరిగే పట్టాభిషేకం ఉత్సవాల నేపథ్యంలో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు.ఈ సందర్భంగా భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఆయన, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులతో సమన్వయం పాటిస్తూ విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, సెక్టార్ల వారీగా ఇన్చార్జ్ అధికారులు తమ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ విషయంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఉత్సవాల సమయంలో భారీగా వచ్చే వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని మార్గదర్శ కాలు సిద్ధం చేయాలని తెలిపారు. సుమారు 2000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ స్థలాలు, లడ్డూ కౌంటర్లు, సెక్టార్ల వివరాలను తెలియజేస్తూ ప్రత్యేకంగా QR కోడ్ మరియు ఆన్‌లైన్ లింక్ (https:// ramanavami.4sightai.com/) ను రూపొం దించినట్లు వెల్లడించారు.ఈ సౌకర్యాలను భక్తులు వినియోగించుకోవాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

**గుంటూరు లో పొన్నూరు టీడీపీ ఎంఎల్ఏ ధూళిపాళ్ల నరేంద్ర కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.**



# సాంబశివుని వర్ధంతి వేడుకలు

**వలిగొండ మార్చి 25 మీడియా టుడే**

మండల పరిధిలోని దాసిరెడ్డి గూడెం గ్రామంలో మావోయిస్టు పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి బిఆర్ఎస్ పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు పేదల పెన్నిధి స్వర్గీయ కూనపురి సాంబశివుడు 15వ వర్ధంతి వేడుకలు గ్రామంలో వారి స్తూపం వద్ద నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి కూనపురి అభిమానులు కుటుంబ సభ్యులు నాయకులు విచ్చేసి వర్ధంతి వేడుకలను జయప్రదం చేయాలని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు

# గిరిధర్ రెడ్డికి అశ్రునివాళులు



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 25**

ఇటీవల మరణించిన విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు తలసాని గిరిధర్ రెడ్డి కి గచ్చిబావి అభివృద్ధి కమిటీ సభ్యులు నివాళులర్పించారు గచ్చుబావి పునర్వైభవం తీసుకురావడానికి తనవంతుగా విశేష కృషి చేసిన గిరిధర్ రెడ్డికి గచ్చి బావి అభివృద్ధి కమిటీ సభ్యులు గచ్చుబావి వద్ద ఈరోజు గిరిధర్ రెడ్డి దశదినకర్మ సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు ఈసందర్భంగా గిరిధర్ రెడ్డి చేసిన విశేష కృషిని కొనియాడారు ఈ కార్యక్రమంలో గచ్చిబాబు అభివృద్ధి కమిటీ సభ్యులు దామోదర్ నరేష్ గౌడ్ కార్తీక్ బాబీ దేవ్ శేఖర్ రామరాజు రామకృష్ణ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్షుడు వేతనం ఇవ్వాలి

**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 25)**




తమ సమస్యల పరిష్కారం కోసం రేపు ఆశా వర్కర్లు గరిడేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేయనున్నట్లు సిఐటియు జిల్లా నాయకులు ఎస్కే కె యాకూబ్ పిలుపునిచ్చారు ఆశా వర్కర్లకి జనవరి ఫిబ్ర వరి తెలంగాణ రాష్ట్రంలో రెండు నెలల పారితోషకాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు 20 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు కార్య అత్యధికులున్నారు నేటికీ వీరికి ఎలాంటి చట్టబద్ధత సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కనీసం గ్యారంటీలు కూడా ఇప్పటివరకు నిర్ణయించలేదు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులపాటు ఆశ వర్కర్లు నిరవధికంగా సమ్మె చేశారు ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ ఆశవర్కర్ల వేతనాలు పెంచుతామనిహామీ ఇచ్చి రెండు సంవత్సరాలు దాటిన ఇంతవరకు అమలు చేయలేదని వీరి సమస్యల పరిష్కారం కోసం రేపటి నుండి ఆందోళన చేపడుతున్నట్లు యాకూబ్ తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడప నాగమణి సైదమ్మ ఎం ఉవ పోలేపల్లి బువ్వమ్మ స్వర్ణ ధనలక్ష్మి భవాని ప్రమీల పద్మ లక్ష్మి జయమ్మ అశ్విని వెంకటమ్మ రేణుక ధనలక్ష్మి పాల్గొన్నారు.

## ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ ఇన్ స్పోర్ట్స్ నేషనల్ అవార్డు కి ఎంపికైన కరాటే మాస్టర్ మర్రిపెల్లి శ్రీనివాస్

**జగిత్యాల మీడియా టుడే,- మార్చ్ 25..**



పంజాబ్ రాష్ట్రం లోని అమృత్ సర్ లో యూత్ ఒ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వివిధ రంగాల్లో సేవలందించిన వారికి నిర్వహించే ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ అవార్డు కార్యక్రమంలో 2025 - 26 స్పోర్ట్స్ అచీవ్ మెంట్ విభాగంలో కరాటేలో తెలంగాణ రాష్ట్రం లోని జగిత్యాల జిల్లా లో ఎంతో మంది విద్యార్థులను జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి పోటీల్లో పథకాలు సాధించే విధంగా శిక్షణ ఇవ్వటమే కాకుండా రిఫరీ మరియు జడ్జి గా సేవలందిస్తున్న మర్రిపెల్లి శ్రీనివాస్ ని గుర్తించి ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ ఇన్ స్పోర్ట్స్ నేషనల్ అవార్డు కి ఎంపిక చేయటం జరిగిందని అవార్డు కమిటీ కన్వీనర్ మరియు యూత్ ఒ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షులు అభిలాష్ కుమార్ తెలిపారు. ఈ అవార్డు ని ఈ నెల 29 వ తేదీన పంజాబ్ రాష్ట్రం లోని అమృత్ సర్ లో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నట్లు వివరించారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ మను చౌదరి



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: మార్చ్ 25**

చదువు ఒకటే కాకుండా మీ అభిరుచి కి తగినట్టుగా అంశాలను ఎన్నుకొని వాటి పై దృష్టి పెట్టి అందులో నైపుణ్యతను పొంది మీ ప్రతిభను వెబ్ సైట్ ద్వారా కనబరిచే విధంగా చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి విద్యార్థులకు బోధించారు. బుధవారం కీసర మండలం నాగారంలో నిర్వహిస్తున్న మేడ్చల్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ (బాలికలు) స్కూల్ మరియు జూనియర్ కాలేజీ ని సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతి రోజు సమయానికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహంలో అందుతున్న బోధన పై ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు మీకు ఇష్టమైన స్పోర్ట్స్, గేమ్స్, మీ అభిరుచులలో కూడా మీ ప్రతిభను బయటపెట్టి అందులో కూడా మీరు రాణించేలా మీకు అవసరమైన శిక్షణను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మీ పై మీకు ఆత్మవిశ్వాసం ఉండాలని, బిడియాన్ని వదిలి మీకు తెలిసిన విషయాన్ని నలుగురిలో మాట్లాడగలగాలని అప్పుడు మీ పై మీకు నమ్మకం కలుగుతుందన్నారు. చదువుతో పాటు మారుతున్న టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలో తెలుసుకొని ఎక్కువ శ్రమ పడకుండా స్మార్ట్ వర్క్ చేయాలని తద్వారా టైమ్ సేవ్ అవుతుందన్నారు. ప్రస్తుతం చాట్ జిపిటి, జెమిని, పెర్ప్లెక్సిటి వంటి ఎఐ టూల్స్ ఎక్కువగా వినియోగించడం జరుగుతుందన్నారు. ఎఐ టూల్స్ ద్వారా పెయింటింగ్, వెబ్ డిజైనింగ్, ప్రోగ్రామింగ్, ఫ్యాషన్ టెక్నాలజీ చాలా అభివృద్ధి చెందిందన్నారు. మంచి అలవాట్లను అలవర్చుకోండి, అవి మీ భవిష్యత్తు ప్రయత్నాలలో ఎల్లప్పుడూ తోడ్పడతాయని, ఆత్మవిశ్వాసంతో ఉండాలంటే మీకు సబ్జెక్ట్ మీద అవగాహన ఉండాలని, సబ్జెక్ట్ అంటే కేవలం అకాడమిక్స్ మాత్రమే కాదని, ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకొని ఆ అంశం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంగ్లీషు బాగా నేర్చుకొని మీరు స్టేజ్ ఫియర్ తొలగించుకోవాలన్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ వారికి ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని, ఏమైనా కావాలా అని అడుగగా, విద్యార్థినులు ఆడుకోవడానికి ఫుట్ బాల్, చెస్, కావాలని కోరారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ అవసరమైనవి తప్పకుండా అందిస్తానని అన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ అవసరమైన వాటి కోసం, అలాగే విద్యార్థులు అడిగిన ఆట వస్తువుల ను కలుపుకొని ప్రతిపాదనలు తనకు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి కాంతమ్మ, కీసర ఎంఆర్ఓయాదగిరిరెడ్డి, ప్రిన్సిపల్ స్వప్న, స్కూల్ టీచర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి మహోత్సవ ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్ - భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు**

**వైద్య, విద్యుత్, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి**

**సీఎం పర్యటన దృష్ట్యా హెలిప్యాడ్, భద్రతా ఏర్పాట్లు వేగవంతం**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మార్చి25(మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలంలో నిర్వహించనున్న శ్రీరామనవమి మహోత్సవాల ఏర్పాట్లను సమర్థవంతంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య, విద్యుత్, రహదారులు, ఇరిగేషన్ తదితర శాఖల పనుల పురోగతిని సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు తగిన రక్త నిల్వలు, మందులు, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని హెలిప్యాడ్, బారికేడింగ్ ఏర్పాట్లను వేగవంతం చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ముందస్తుగా అన్ని లైన్లను తనిఖీ చేసి ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. మహోత్సవాల సందర్భంగా భారీగా భక్తులు, వీఐపీలు రానున్న నేపథ్యంలో దేవస్థానం పరిసర ప్రాంతాల్లో 24 గంటల పాటు తాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి స్నాన ఘాట్ల వద్ద భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, హెచ్చరిక బోర్డులు, బారికేడింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు .శ్రీరామనవమి మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత వృత్తి విద్యా కోర్సులు

**జనరల్ మేనేజర్ శాలేం రాజు**



**కొత్తగూడెం, మార్చి 25(మీడియా టుడే):**

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జి.యం.ఆర్. వరలక్ష్మి సెంటర్ ఫర్ ఎంపవర్మెంట్ ఒ లైవ్లీహుడ్స్ సహకారంతో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత వృత్తి విద్యా శిక్షణ అందించనున్నట్లు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలేం రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృత్తి విద్యా కోర్సులు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలు ప్రముఖ కంపెనీల సహకారంతో అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించబడతాయి. అభ్యర్థులకు ఉచిత వసతి మరియు భోజన సదుపాయం కల్పించబడుతుంది. నిపుణుల ద్వారా సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్ బేసిక్ కంప్యూటర్ శిక్షణ అందించబడుతుంది. శిక్షణ పూర్తిచేసిన వారికి ఇండస్ట్రీ గుర్తింపు పొందిన సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. అదనంగా ఉద్యోగ అవకాశాల కల్పనలో కూడా సహకారం అందించబడుతుంది. అర్హత: 18 నుండి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు. శిక్షణా కోర్సులు: డ్రైవాల్ ఒ ఫాల్స్ సీలింగ్ టెక్నిషియన్ వెల్డింగ్ ఒ ఫ్యాబ్రికేషన్ టెక్నిషియన్ఆటోమొబైల్ ఒ టూ వీలర్ టెక్నిషియన్ గెస్ట్ సర్వీస్ అసోసియేట్ (హోటల్ మేనేజ్మెంట్) ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ రిఫ్రిజిరేషన్ ఒ ఎయిర్ కండీషనింగ్ (ఆర్ఏసీ) టెక్నిషియన్ ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ టెక్నిషియన్ ఎక్స్కవేటర్ ఆపరేటర్ ఈ కోర్సుల్లో చేరదలచిన అభ్యర్థులు కొత్తగూడెం ఏరియా సింగరేణి వి.టి.సి వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.యం.తో పాటు ఎస్.ఓ టు జి.యం. ఎం. వెంకటేశ్వరరావు, కోటి రెడ్డి, ఏజీఎం పర్సనల్ జి.వి. మోహన్రావు, జి.ఎం.ఆర్ సంస్థ ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.

# కుమార్తె పుట్టినరోజు సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదానం



**మీడియా టు దే ప్రతినిధి కృష్ణ మార్చి 26 కోదాడ మునగాల**

మునగాల మండల కేంద్రానికి చెందిన బచ్చులకూర రాజీవ్ వీరమణి ల మొదటి కుమార్తె బచ్చులకూరి కనిష్క పుట్టినరోజు సందర్భంగా బుధవారం కోదాడ పట్టణంలోని శనిగల రాధాకృష్ణ మానసిక అనాధ ఆశ్రమంలో 60 మంది అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా కనిష్క తన తల్లిదండ్రులతో కలిసి కేక్ కట్ చేసి అనాధాశ్రమంలోని మానసిక వికలాంగులుగా ఉన్న అనాధలకు స్వీట్లు కేకు పంచి పెట్టారు, ఈ సందర్భంగా కనిష్క తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కూతురి పుట్టినరోజు వేడుకల్ని మానసిక వికలాంగులుగా ఉన్న అనాధాశ్రమంలోని అనాధల మధ్య జరుపుకోవడం తమకు సంతృప్తిగా ఉందని , గత రెండు సంవత్సరాలుగా తమ కూతురి పుట్టిన రోజు వేడుకల్ని అనాధాశ్రమంలోనిసమాజానికి దూరంగా కుటుంబ బాధ్యతలు బంధుత్వాలు తెలియని అనాధలకు అన్నదానం నిర్వహించడం ద్వారా తాము వారికి ఒక పూట కడుపు నింపడం తమకు ఎంతగానో మానసిక సంతృప్తిని అందించిందని ఆనందం వ్యక్తం చేశారు.

## భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలి

**వారంలో రెండు రోజులు సేవలు అందుబాటులో**

**కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ఎల్లారెడ్డిపేటలో భవిత కేంద్రం ప్రారంభం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 25 :** దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రం సేవలు వినియోగిం చుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్‌పేర్కొన్నారు ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో భవిత కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. భవిత కేంద్రం పరిధిలో మొత్తం ఎందరు దివ్యాంగులు ఉన్నారు? ఏ ఏ సేవలు వారికి అందిస్తారో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో భవిత కేంద్రం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు దీని సేవలను దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి బుధవారం, గురువారం ఐఈఆర్పీ, ఫిజియోథెరపిస్ట్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. అనంతరం మండల సమాఖ్య భవనాన్ని పరిశీలించి, ఎందరు సభ్యులు ఉన్నారని, స్వయం ఉపాధి, సంఘాల ఆర్థిక కార్యకలాపాలపైన ఆరా తీశారు. అక్కడి నుంచి జూనియర్ కళాశాల మైదానంలో పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, ఎంఈవో కృష్ణహరి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పట్టా మార్పిడి వెలుగులోకి ముగ్గురిపై క్రిమినల్ కేసులు




**మీడియా టుడే ప్రతినిధి వెంకటేశ్వర్లు కోదాడ (అనంతగిరి)** అనంతగిరి మండలం వాయిల సింగవరం రెవెన్యూ గ్రామ శివారులోని సర్వే నెం. 8/3/1లో విస్తీర్ణం ఏ.4-34 గుంటల భూమికి సంబంధించి అక్రమ పట్టా మార్పిడి జరిగినట్లు వెల్లడైంది. 2013-14 సంవత్సరంలో కీ.శే. శ్రీమతి బుర్ర మట్టమ్మ (భర్త: చిన్న లింగయ్య) పేరుతో పాత పట్టేదారు పాసుపుస్తకం, అనంతరం 2018లో ఈ-పట్టాదారు పాసుపుస్తకం అక్రమంగా పొందినట్లు విచారణలో తేలింది. తదనంతరం ఆ భూమిని వారసులైన బుర్ర సైదులు, బుర్ర లింగరాజు, బుర్ర వెంకటేశ్వర్లు పేర్లపై 10.07.2025న సౌతి ద్వారా పట్టా మార్పిడి చేసుకున్నట్లు గుర్తించారు. విచారణలో భాగంగా, సంబంధిత అధికారులు తెలియకుండా దురుద్దేశంతో ఈ మార్పిడి చేపట్టినట్లు, అలాగే అప్పటి గ్రామ రెవెన్యూఅధికారులతో కుమ్మక్కై అధిక విస్తీర్ణం నమోదు చేసుకున్నట్లు వెల్లడైంది. అదేవిధంగా ప్రభుత్వాన్ని మోసం చేసి రైతు బంధు, రైతు భరోసా లబ్ధులు పొందినట్లు గుర్తించారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చర్యలు ప్రారంభించబడినట్లు తాసిల్దార్ హిమబిందు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## 50 వేల రూపాయలతో దేవాలయం ముఖద్వారంకు గేట్లు ఏర్పాటు




**మీడియా టుడే ప్రతినిధి వెంకటేశ్వర్లు మార్చి 25 కోదాడ (అనంతగిరి)** ఖానాపురం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం అభివృద్ధికి స్థానికులు సహకరిస్తున్నారు. గ్రామానికి చెందిన కట్ల గోపి తన సొంత ఖర్చుతో రూ. 50 వేలతో దేవాలయం ముఖద్వారానికి గేట్లు ఏర్పాటు చేశారు. గేట్ల రూపకల్పన మరియు నిర్మాణం నాణ్యమైన మెటీరియల్స్‌తో చేయబడింది, దాంతో దేవాలయానికి అదనపు శోభ చేకూరింది. దేవాలయ చైర్మన్ గింజుపల్లి సురేష్ మాట్లాడుతూ, "ప్రతి దాతా సేవా కృషి దేవాలయ అభివృద్ధికి పెద్ద మద్దతుగా ఉంటుంది. కట్ల గోపి ప్రయత్నం గ్రామానికి గొప్ప ఉదాహరణ" అని అన్నారు. గ్రామస్తులు కూడా ఈ కృషిని ప్రశంసిస్తూ, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రోత్సాహం కల్పించారు .ఇలాంటి సేవలు దేవాలయ పౌరస్వామ్యాన్ని పెంపొందించడమే కాక, సమాజంలో సానుకూల పునర్విహారాన్ని సృష్టిస్తున్నాయి అన్నారు.

# సమాచార హక్కు రక్షణ చట్టాన్ని రక్షించుకునే బాధ్యత మన అందరిదీ

**సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో ఘనంగా సమాచార హక్కు రక్షణ చట్టం**

**- 2005 ఐదవ రాష్ట్ర మహాసభలు - రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన ఆర్టిఐ కార్యకర్తలు**




**సూర్యాపేట జిల్లా, మఠంపల్లి : మార్చి 25, మన లక్ష్యం న్యూస్:** సమాచార హక్కు రక్షణ చట్టం 2005 తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలు సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ శ్యాం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చందమల్ల సుధాకర్, రాష్ట్ర లీగల్ అడ్వైజర్ కరుణాకర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్, బొద్దుకూరి కిరణ్ కుమార్, మహిళా విభాగం సభ్యులు హాజమ్మ, సాత్విక రెడ్డి, యాదాద్రి జోనల్ ఇంచార్జ్ వంగవీటి శ్రీనివాసరావు హాజరయ్యారై మాట్లాడుతూ ..సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజల హక్కులు తెలుసుకునేందుకు, రక్షించుకునేందుకు, ప్రజలు అధికార యంత్రంగాన్నీ ప్రశ్నించడానికి తీసుకువచ్చిందన్నారు. ఆర్టిఐ చట్టం సామాన్యుని చేతిలో బ్రహ్మాస్త్రం అని అన్నారు. ఆర్టిఐ చట్టం వచ్చినా 21 సంవత్సరాలలో అనేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సామాన్య ప్రజలకు అందేలా దోహద పడిందన్నారు. కొన్ని వేల కోట్ల రూపాయల అవినీతి అక్రమాలను బహిర్గతం చేసింది ఆర్టిఐ అని అన్నారు. నేడు సహ చట్టం నిర్వీర్యం అవుతుందని, సహచటాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని సూచించారు. సైనికులు దేశ రక్షణకు ఏ విధంగా కృషి చేస్తున్నారు, సహ చట్టం కార్యకర్తలు దేశ చట్టాలు, ప్రజాస్వామ్య రక్షణ కొరకు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ అప్పీల్ ల హియరింగ్ పై వేగవంతం చేయాలన్నారు. ఉద్దేశపూర్వకంగా, ఆర్టిఐ పై నిర్లక్ష్యం వహిస్తున్న అటువంటి పి.ఐ.ఓ, ఏవోలపై చట్ట ప్రకారం కమిషన్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సహ చట్టం పకడ్బందీగా అమలు కావడానికి రాష్ట్ర సమాచార కమిషన్ ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సహ చట్టం అమలుకు ప్రతి జిల్లాలో ఆర్టిఐ అమలు కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టిఐ దరఖాస్తుదారుల వివరాలను గోప్యంగా ఉంచాల్సిన అధికారులలో కొంతమంది బహిర్గతం చేయడం వల్లే నిరంతరం దరఖాస్తుదారులపై, ఆర్టిఐ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. వీరి రక్షణకు సంబంధించిన మెమో నెంబర్ 33086 వెంటనే పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అవినీతి అక్రమాలు లేకుండా ప్రతి ఒక్క కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సామాజిక అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా తమ సొసైటీ ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పనిచేస్తుందన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 సొసైటీ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సహచట్టం అమలుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అదేవిధంగా గ్రామస్థాయి వరకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు తమ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు కరుణాకర్,ఆర్గనైజర్ విద్యాసాగర్, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అమీర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నవీన్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సురేష్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రమేష్, నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధు బాబు, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్, రాహుల్, నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు, బత్తిని నాగేశ్వరరావు, కృష్ణంరాజు, ఉదయ్ కుమార్, అంజి, పవన్,వీరబాబు, ధనమూర్తి రామారావు,శ్రీను, కడప పెంటయ్య, నందిపాటి గురవయ్య,నాగార్జున, సోమేశ్వర్, తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి సహ చట్టం కార్యకర్తలు, సూర్యపేట జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేల్పుగొండలో ఘనంగా ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవలు

**మొదటి రోజు పలు పూజలు అగ్ని హోమం**

**టేక్మాల్: మార్చ్ 25:(మీడియా టుడే)** మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామం లోని రామచలం కొండపై వెలసిన దివ్యక్షేత్రం శ్రీ రామాలయ ఆలయం శ్రీ సీతా రాములు వారి 42వ కళ్యాణ మహోరీత్సవ ఉత్సవాలు ఈ నెల 25తేదీ నుండి 27వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్ని రుస్తుంపేట శ్రీఆత్మనంద ఆశ్రమ పీఠాధిపతులు రాజయోగి వెంకట స్వామి దివ్య ఆశీస్సులతో ఇట్టి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. రామచలం కొండపై వెలసిన దేవత మూర్తులు గత కొన్ని దశాబ్దాలుగా భక్తులు అలనా పాలన చూస్తు కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల పాలిట కొంగుబంగారమై వెలుగొలుతు వెలసిన దివ్యక్షేత్రం శ్రీ సీతారాముల క్షేత్రం 25తేదీన చైత్ర శుద్ధ సప్తమి బుధవారం ఉదయం గణపతి పూజ గోపూజ గురు పూజ స్వస్తి వచనము ఆకండ దీపారాధన అగ్ని ప్రతిష్ఠ హారతి తీర్థ ప్రసాదాలు నిర్వహిస్తారు. 26తేదీన చైత్ర శుద్ధ అష్టమి గురువారం పూజ గోపూజ శ్రీ రామ మూల మంత్రహవనము మన్యు సుక్త్యా యాగము హారతి నిర్వహిస్తారు. 27తేదిన శుక్రవారం ఉదయం బలిప్రధానం, గురుపూజ, గోపూజ, స్వామివారికి అభిషేకం, శ్రీరామ మూల మంత్ర వాహనము,



పూర్ణాహుతి, గ్రామంలోని పురవీధుల గుండా బోనాల ఊరేగింపు, మధ్యాహ్నం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రి సీతారాముల పల్లకి సేవ ఊరేగింపు ఉంటుంది. ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమం ఉంటుంది. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎత్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై పెన్షనర్ల ఆగ్రహం

**తహసీల్దార్‌కు మెమోరశీడం అందజేత**

**టేక్మాల్: మార్చి 25 (మీడియా టుడే) టేక్మాల్** కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల భవిష్యత్తుపై తీసుకున్న నిర్ణయాలను నిరసిస్తూ టేక్మాల్ మండల పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ తులసీరామ్ ద్వారా ప్రధానికి వినతి పత్రాన్ని అందజేశారు. 31 డిసెంబర్ 2025 వరకు పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్లలో భవిష్యత్తులో ఎలాంటి పెంపుదల చేయకూడదని ప్రభుత్వం చట్టం తీసుకురావడాన్ని అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తాజా చట్టం ప్రకారం.. గతంలో ఇస్తూ వచ్చిన వేతన సవరణలు (ప్ర=జ), కరవు భత్యం (ణూా) పెంపుదలలు ఇకపై ఉండవని పేర్కొనడం పెన్షనర్ల జీవితాలను




దెబ్బతీయడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్లకు ఇచ్చే కనీస ప్రయోజనాలను నిలిపివేయడం అన్యాయమని వారు పేర్కొన్నారు. ఈ చట్టానికి నిరసనగా దేశవ్యాప్తంగా పెన్షనర్లు ఆందోళనలుచేపడుతున్నారు. అందులో భాగంగానే ప్రధానమంత్రికి పంపాల్సిన మెమోం ాండంను స్థానిక తహసీల్దార్ గారికి అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ నిర్ణయాన్ని ఉపసంహారిం చుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కె. నారాయణ, ప్రధాన కార్యదర్శి టి. శంకర్ రావు, కోశాధికారి బి. నర్సింలు, సభ్యులు మల్లేశం, సంపత్, అశోక్ రెడ్డి, ధనంజయ, రాజయ్య, రాజు, శివలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా మార్చ్ 25)** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఇటీవల కాలంలో బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించినటువంటి ఉడుగుల ప్రవీణ్ కుటుంబ సభ్యులను గౌడ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయాన్ని అందించారు ప్రవీణ్ కుటుంబ సభ్యులు తీవ్రదుఃఖంలో ఉండడంతో మేమున్నామని ధైర్యం చెప్పారు ఈ సందర్భంలో ప్రవీణ్ కుటుంబ సభ్యులైన మురళికి ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంలో గౌడ యూత్ అసోసియేషన్ తరపున సమాజంలో పరిష్కార సహకారం అవసరమని ప్రతి కుటుంబానికి సహాయం అందించే విధంగా ఉండాలని సంఘ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో గౌడ యువజన సంఘం సభ్యులు కప్పల అనిల్ కుమార్ గౌడ్ పానుగంటి రామకృష్ణ గౌడ్ జనగాం రాజశేఖర్ గౌడ్ మెరుగు భరత్ గౌడ్ వడ్లకొండ లక్ష్మణ్ గౌడ్ సమ్మెట రఘు గౌడ్ కన్నా వెంకన్న గౌడ్ పూజారి సందీప్ గౌడ్ బుల్లి కొండ రాజు గౌడ్ అజయ్ కుమార్ గౌడ్ గొప్పగాని యాదగిరి గౌడ్ కోల రంజిత్ కుమార్ గౌడ్ బొల్లికొండ వేణు గౌడ్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు

## హనుమాన్ జెండాలు పంపిణీ చేయనున్న రాజయోగి షాపింగ్ మాల్ యాజమాన్యం



**మందమర్రి / మీడియా టుడే మార్చి 25 2026:**
రానున్న శ్రీరామనవమిని పురస్కరించుకొని మందమర్రి లోని రాజయోగి షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11 గంటలకు షాప్ సమీపంలో 265 మంది భక్తులకు హనుమాన్ జెండాలు పంపిణీ చేయనున్నట్లు షాపింగ్ మాల్ యజమాని మెరుగు రాజు , నర్మదలు తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా హనుమాన్ భక్తులకు ఏదో రకమైన సేవలు చేస్తున్నట్లు రాజు తెలిపారు మందమర్రి లోని కస్టమర్లు తమను ఆదరిస్తున్నందుకు దేవుడు తమకు ఆదరణ చూపిస్తున్నందుకు తమ వంతు సహాయంగా ఈ సేవ చేస్తున్నట్లు వారు ఆనందం వ్యక్తం చేశారు ఇలాగే ప్రతి పండుగలకు ఏదో ఒక సేవ చేస్తున్నమని వినాయక చవితి సందర్భంగా వినాయక ప్రతిమలు భక్తులకు పంపిణీ చేశామని వారన్నారు దసరా దీపావళి ఉగాది పండుగలకు కూడా మందమర్రి వాసుల సౌకర్యార్థం తక్కువ రేట్లకే వస్త్రాలు విక్రయిస్తున్నట్లు తెలిపారు.

## సర్వే నెంబర్ 477లో సర్వే నిర్వహించిన డీఈ



**శంషాబాద్, రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మార్చ్ 25)** : శంషాబాద్ మండలం, పాలమకుల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని 477 సర్వేనంబర్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్, కోర్టు ఆదేశాల మేరకు డీఈ శంషాబాద్ మండల సర్వే అధికారులతో కలిసి 477/ఆ/ఇ నెంబర్ భూమిలో 20 గుంటలను సర్వే నిర్వహించి సరిహద్దు రాళ్లను గుర్తులను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డీఈ మాట్లాడుతూ... కోర్టు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇక్కడ 20 గంటలకు సంబంధించిన సర్వే నిర్వహించి హద్దు రాళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసందర్భంగా సదరు భూ యజమాని కటికూరి సుభాష్ గౌడ్ మాట్లాడుతూ... కోర్టు ఆదేశాలు సైతం లెక్కచేయకుండా ఇతరుల భూమిని స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారుల సర్వే లెక్క చేయకుండా దౌర్జన్యాలకు దిగుతున్న వారికి ఈ సర్వే ఒక నిదర్శనమన్నారు. చట్ట ప్రకారం చర్యలు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రజాప్రతినిధులుగా కొనసాగిన వారు భూ కబ్జాలకు పాల్పడితే ప్రభుత్వం ఎలాంటి చర్యలు వారిపై తీసుకోలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి మాభూమిని మాకు ఇప్పించాలని అన్నారు.

## మజ్జిగ పంపిణీ



**రాయికల్-మీడియా టుడే-మార్చి 25:**
రాయికల్ మండలం వీరాపూర్ శివారులోని నల్లగుట్ట వద్ద పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీలకు శ్రీ యశోద హాస్పిటల్ అధ్వర్యంలో బుధవారం చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం ఆదిముల్క ప్రభాకర్ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా తమవంతుగా చల్లని మజ్జిగను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిండిగాల గంగు-రామస్వామి గౌడ్, హాస్పిటల్ సిబ్బంది లక్ష్మణ్, శ్రీనివాస్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, నాయకులు మాద రాజేశం, లక్ష్మీనారాయణ, అనుపాల్, లక్ష్మీనర్సయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు



రాయికల్ మండలం ధావనపల్లి గ్రామంలో బుధవారం రాయికల్ ప్రాథమిక పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలో గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోతు ప్రసాద్, ఉప సర్పంచ్ బాణావత్ రవి, వైద్య సిబ్బంది మహమ్మద్ ఆజం, ఎల్ఎస్ఏ గంగాచారి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ గంగారాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం గ్రాండ్ గాయత్రి హోటల్‌లో

# రన్ ఫర్ జీసస్ పీస్ ఆఫ్ వరల్డ్ కమిటీ సమావేశం

**కమిటీ సమావేశ అధ్యక్షుడు పాస్టర్ రమేష్ బాబు చల్లగుండ్ల**

**పాల్గొన్న ఖమ్మం పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : ఏప్రిల్ 4వ తారీఖు జరగబోతున్న రన్ ఫర్ జీసస్ అలాగే ఫీస్ ఆఫ్ వరల్డ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఖమ్మం గ్రాండ్ గాయత్రి హోటల్లో కమిటీ సమావేశమైంది.గుడ్ ఫ్రైడే ఈస్టర్ పండుగలను కూడా జయప్రదంగా జరుపుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం లో ఉన్నటువంటి పాస్టర్స్ ఫెలోషిప్ పెద్దలు పాల్గొన్నారు. ఒక్కొక్కరి అభిప్రాయాలు తెలియజేస్తూ... రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఘనముగా నిర్వహించాలని, వేలాదిగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి ప్రజలు తరలివచ్చేలా గా చేయాలని, అలాగే ఇప్పుడు జరుగుతున్న ప్రపంచ పరిస్థితుల్లో ప్రపంచం ప్రశాంతంగా ఉండటానికి ప్రార్థనలు చేయాలని, ఈ సందర్భంగా ప్రపంచ శాంతి ర్యాలీని చేయాలని పెద్దలు నిర్ణయించారు. ప్రపంచ దేశాల మధ్య అశాంతి నెలకొన్న ఈ యొక్క బాధాకరమైన సమయంలో ప్రపంచం శాంతిగా ఉండాలని, ముఖ్యంగా మన భారతదేశం ప్రశాంతంగా ఉండాలని ప్రార్థన చేశారు. ఏప్రిల్ 4 వ తారీఖు జరుగుతున్న ర్యాలీలో కుల, మత, భేదం లేకుండా పాల్గొనవచ్చునని పెద్దలు ప్రేమ పూర్వకముగా ఆహ్వానిస్తున్నామన్నారు . ఖమ్మం, చుట్టుపక్క ఉన్న మండలాల ప్రజలను ఆహ్వానిస్తున్నాము అన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఏప్రిల్ 4వ తారీఖు శనివారం ఉదయం 6 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ లో ప్రారంభమైన ర్యాలీ ఎస్ ఆర్ అండ్ బి జీ ఎన్ ఆర్ కాలేజీ గ్రౌండ్ (ఎన్టీఆర్ సర్కిల్) వరకు ముగుస్తుందన్నారు.ఈ క్రమంలో ఆహ్వాన కమిటీ, ప్రచార, నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాలీ కి తరలి వచ్చే భక్తులకు తగిన ఏర్పాట్లు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఫెలోషిప్ ప్రెసిడెంట్ లు పాస్టర్ పి. జేకర్యా హనుమంతు రావు, వేముల సత్యం, ఆనందరావు, బాలస్వామి , సంజీవరావు , సామ్యూల్ పిన్ని, బాబురావు, అదాము, డేవిడ్ , మోజెస్, రత్నం, పాల్ రాజ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఉచిత చల్లటి ఆరోగ్య

# మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన సిద్దు రెడ్డి

- గత ఐదేళ్లుగా ప్రజల దాహార్తిని తీరుస్తూ ఉదారత చాటుకుంటున్న సామాజిక వేత్త సిద్దు
- తన స్నేహితుడితో మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన సామాజికవేత్త
- ప్రతిరోజు రూ 30 వేల ఖర్చుతో మజ్జిగా సరఫరా.
- ప్రజలకు ఏదో విదంగా సహాయ పడాలనే సదుద్దేశ్యం తో ఈ కార్యక్రమాలు



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మార్చి 25,**
శంషాబాద్ లో బాటసారులకు స్థానిక ప్రజలకు ఉచిత ఆరోగ్య మజ్జిగ సరఫరా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని యువ సామాజికవేత్త కందకట్ల సిద్ధి రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో జాతీయ రహదారి పక్కన బుధవారం ఆరోగ్య ప్రదాయిని అయిన ఉచిత మజ్జిగ కేంద్రాన్ని తన స్నేహితుడు నాగరాజు తో ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ సామాజికవేత్త సిద్దు రెడ్డి మాట్లాడుతూ శంషాబాద్ పట్టణంలో గత ఐదు సంవత్సరాలుగా మజ్జిగతో బాటసారిలకు దాహార్తిని తీర్చడం జరుగుతుందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా శంషాబాద్ పట్టణంలోని షాద్నగర్ వైపు వెళ్లే బస్టాప్ వద్ద మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఇంకా నాణ్యమైన మజ్జిగను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు 7వేల నుండి 9వేల మంది బాటసారులు మజ్జిగ త్రాగానున్నట్లు తెలిపారు. అనేక సేవ కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందిన కందకట్ల సిద్దు రెడ్డి మరోసారి శంషాబాద్ పట్టణంలో ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు శంషాబాద్ పట్టణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారు.. ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారీ ఎండల నేపథ్యంలో ఉద్యోగస్తులు విద్యార్థులు, బాటసారులు, మజ్జిగను త్రాగి వెళ్లాలని సూచించారు. మజ్జిగ కేంద్రంలో రుచికరమైన నాణ్యమైన మజ్జిగను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి మాతృమూర్తి భారతమ్మ స్నేహితులు సినీ నటులు ఇంద్రసేన బాలరాజ్, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఖమ్మం నగరనాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుయలమందల జగదీష్**





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్ పరిధిలో లో నివాసము ఒటున్న నిరుపేద నాయి బ్రాహ్మణ వికలాంగుడైన తూముల శ్రీనివాస్ కులవృత్తిలో భాగంగా శ్రీనివాస్ నగర్ పెట్రోల్ బంకు పక్కన చిన్న డబ్బా షాపు పెట్టుకుని కులవృత్తి చేసుకుంటూతను భార్య ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత సంవత్సరం కాలము నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికి పరిమితమైయాడు. కుమారుడు చదువు మానేసుకుని మెడికల్ షాప్ లో పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన తండ్రి మరణంతో ఇబ్బందులు ఎదుర్కొంటూ న్న విషయం తెలుసుకున్న నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షులు,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ తను అందుబాటులో లేకున్నా తన తోటి మిత్రులు జర్నలిస్టువృత్తి లో పనిచేస్తున్న పొన్నబోయిన పానకాల రావు వుల్లోజు రమేష్ ల ద్వారా శ్రీనివాస్నగర్‌లోని వారి నివాసముంటున్న ఇంటి వద్దకు వెళ్లి వారికుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# డిఐ అబ్దుల్ మజీద్ అధ్వర్యంలో భూ సర్వే



**మీడీయా టుడే శంషాబాద్, మార్చ్ 25,**
శంషాబాద్ మండలం పిల్లోనిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 472/2 వివాదాస్పద స్థలంలో డి ఐ అబ్దుల్ మాజీజ్ ఆధ్వర్యంలో పూడి సర్వే నిర్వహించి రివ్యూ చేశారు. సుభాష్ గౌడ్ అనే వ్యక్తికి చెందిన 20 గుంటల భూమి గత కొంతకాలంగా వివాదాస్పదంగా మారింది రెవెన్యూ అధికారులు కోర్టు ఆర్డర్ ప్రకారం ఇంతకుముందే పోడి సర్వే నిర్వహించి ఆ భూమి తో పాటు మరికొంత భూమి తనదని చెప్పుకుంటున్న రవి నాయక్ కుటుంబం భూమి చుట్టూ సిమెంట్ పలకలతో ప్రహరీ నిర్మించి ఒక పక్కన గేటు ఏర్పాటు చేయడం జరిగింది అయితే ఈ రోజు కోర్టు ఆర్డర్ ప్రకారం సర్వే చేయడానికి వచ్చిన డిఐతో పాటు మిగతా సిబ్బంది మరొకసారి సర్వే చేసి ఆ భూమి లో 20 గుంటలు సుభాష్ గౌడ్ చెందినదని సూచిస్తూ ఆ కాంపౌండ్ వాల్ సిమెంట్ బ్రిక్స్ కు గుర్తులు వేశారు సర్వే సిబ్బంది గేటు లోపలికి వెళ్లి ఆ 20 గుంటలకు సంబంధించిన సర్వేలో వచ్చిన ప్రకారం రాళ్లు పెట్టి గుర్తులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుభాష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... న్యాయపరంగా తనకు చెందిన భూమిని అద్దు బందులు ఏర్పాటు జరగాయి సప్లమెంటరీ సేతువారి జరిగినది. రవి నాయక్ కుటుంబం కావాలని దౌర్జన్యంగా అడ్డుకుంటుందని ఈ విషయమై తాను చట్టపరంగా కోర్టును ఆశ్రయిస్తానని గ్రామస్థాయిలో రవి నాయక్ చేసే ఆగడాలను గుర్తించి తనకు స్థానికంగా న్యాయం చేయాలని వేడుకుంటున్నట్టు తెలిపారు.

# సకాలంలో పన్నులు చెల్లించాలి




**రాయికల్-మీడియా టుడే-మార్చి 25:**
సకాలంలో పన్నులు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు అన్నారు. రాయికల్ పట్టణంలో రెండు సంవత్సరాలు...అపై ఇంటిపన్ను బకాయి ఉన్న యజమానులకు మున్సిపల్ కమిషనర్ రేడ్ నోటీసులు అందజేశారు. నోటీసులు అందుకున్న వారు వెంటనే బకాయిలను చెల్లించాలని...లేనిచో తెలంగాణ మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. వీరి వెంట మున్సిపల్ మేనేజర్ వెంకట్, బిల్ కలెక్టర్ మందుల ప్రసాద్ తదితరులున్నారు.

# సిరిసిల్ల నేతన్నల సమస్యలపై
# కేటీఆర్ వినతి

**విద్యుత్ బిల్లుల భారం మాఫీ చేయాలని డిమాండ్**

**ఉప ముఖ్యమంత్రి, మంత్రులతో కేటీఆర్ భేటీ - నేతన్నల జీవనోపాధి ప్రమాదంలో ఉందని ఆందోళన**





**హైదరాబాద్, మార్చి 25**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న విద్యుత్ సంక్షోభం నుంచి నేతన్నలను రక్షించాలని కోరుతూ కేటీఆర్ కీలకంగా ముందుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులను కలిసి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. పవర్‌లూమ్ యూనిట్లపై పెరిగిన విద్యుత్ బకాయిలు, సర్‌చార్జిల భారాన్ని తగ్గించాలని కోరారు. సిరిసిల్లలోని పవర్‌లూమ్ యూనిట్లపై విధించిన 'బ్యాక్ బిల్లింగ్' కారణంగా పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో పడిందని కేటీఆర్ వివరించారు. గత ప్రభుత్వ కాలంలో 25 హెచ్‌పి వరకు విద్యుత్ సబ్సిడీ అందించడంతో పరిశ్రమ నిలదొక్కుకున్నదని, కానీ ప్రస్తుతం విధిస్తున్న అదనపు బిల్లుల వల్ల పరిస్థితి క్షీణించిందని తెలిపారు. 2016 నుండి 2024 మధ్య కాలానికి సంబంధించిన సుమారు 127 చిన్న పరిశ్రమ యూనిట్లపై అధికారులు రూ. 19 కోట్ల బ్యాక్ బిల్లింగ్ విధించగా, సర్‌చార్జిలతో కలిపి అది రూ. 38 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. ఈ భారీ భారం కారణంగా యూనిట్లు ఆర్థికంగా నిలదొక్కుకోలేకపోతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో అనేక పవర్‌లూమ్ యూనిట్లు మూతపడటంతో పాటు వేలాది కుటుంబాలు జీవనోపాధి కోల్పోతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో 13 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని తెలిపారు. మానవీయ కోణంలో ఈ విద్యుత్ బిల్లుల భారాన్ని పూర్తిగా రద్దు చేసి సిరిసిల్ల నేతన్నలను ఆదుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. పరిశ్రమను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రియుడి కోసం తల్లిని హతమార్చిన కూతురు

**ఏడాది తర్వాత వెలుగులోకి వచ్చిన దారుణం - బైక్ అమ్మకానికి వెళ్లడంతో బయటపడిన నిజం**

**ప్రేమ వ్యవహారమే హత్యకు కారణమని పోలీసుల వెల్లడి**







**హైదరాబాద్, మార్చి 25**

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పరిధిలో ఏడాది క్రితం జరిగిన ఓ మహిళ అదృశ్య ఘటన ఇప్పుడు హత్య కేసుగా బయటపడింది. తన ప్రియుడి కోసం తల్లినే హతమార్చిన కూతురు ఘటన సంచలనంగా మారింది. మే 2025లో మంజు అనే మహిళ కనిపించడం లేదని, ఆమె బైక్ కూడా కనిపించడం లేదని ఆమె పెద్ద కూతురు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ సమయంలో పోలీసులు అనేక కోణాల్లో దర్యాప్తు చేపట్టినప్పటికీ ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లభించలేదు. దీంతో మంజు ఆచూకీ గుట్టు వీడకపోయింది. కేసు నిలిచిపోయినట్లే కనిపించినప్పటికీ తాజాగా జరిగిన ఒక సంఘటనతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇటీవల మంజుకు చెందిన బైక్‌ను రాంకోఠిలోని ఒక దుకాణంలో అమ్మేందుకు మౌంటీ రాజ్‌పుత్ అనే వ్యక్తి వెళ్లాడు. అతను ఇచ్చిన సమాధానాలు అనుమానాస్పదంగా ఉండటంతో షాపు యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు రాజ్‌పుత్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో సంచలన విషయాలు బయటపడ్డాయి. మంజు చిన్న కూతురు ఇషికాతో తాను ప్రేమలో ఉన్నానని, తమ సంబంధాన్ని మంజు అంగీకరించకపోవడంతో ఆమెను ఇద్దరం కలిసి హత్య చేశామని రాజ్‌పుత్ ఒప్పుకున్నాడు. హత్య అనంతరం ఈ విషయం బయటపడకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు వెల్లడించారు. తన తల్లిని హతమార్చిన తర్వాత ఏడాది పాటు ఏమీ తెలియనట్లుగా ఇషికా నటించిందని పోలీసులు తెలిపారు. చివరకు బైక్ అమ్మకానికి వెళ్లిన సమయంలో అనుమానం రావడంతో కేసు బయటపడిందని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

# విజ్ డమ్ హై స్కూల్‌లో
# ప్రయోగాత్మకంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్





**రాయికల్: మీడియా టుడే:మార్చి 25:**

స్థానిక విజ్ డమ్ హై స్కూల్ లో బుధవారం రోజు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాం ను ప్రయోగాత్మకంగా, ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గణితం, సైన్స్, సోషల్, ఇంగ్లిష్,సబ్జెక్ట్ లకు సంబంధించిన వివిధ రకాల ప్రయోగాలు మరియు కళాకృతులు తయారు చేసి ప్రదర్శించారు. 2025-26 విద్యా సంవత్సరం లో వారు నేర్చుకున్న విషయ పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు.కార్యక్రమానికి వందల సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలను చూసి అబ్బుర పోయారు.విద్యార్థులు బ్లడ్ గ్రూపింగ్ పరీక్ష అందరిని ఆకట్టుకుంది.తల్లిదండ్రులు వారి పిల్లలలో దాగిఉన్న సృజనత్మకతను చూసి ఆనందించారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ పిల్లలకు కేవలం పుస్తకాలలో ఉన్న చదువే కాకుండా , వారు సంవత్సర కాలంలో నేర్చుకున్న పరిజ్ఞానాన్ని, ప్రయోగాత్మకంగా, అర్థవంతంగా ప్రదర్శించడం లోనే వారి యొక్క విషయ నైపుణ్యత స్పష్టమవుతుందని సంతోషం వ్యక్తం చేసారు.పాఠశాల



కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు కేవలం పాఠాలు బోధించడం, మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా, రాయికల్ మండల చరిత్ర లో మొట్టమొదటి సారిగా లీడ్ పినాకిల్ ప్లస్ ద్వారా ప్రతి క్లాసులో టీవీ ప్రతి టీచర్ కు ట్యాబ్ ద్వారా డిజిటల్ విద్యాబోధన అందిస్తూ రాష్ట్రస్థాయి లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్న ఏకైక విద్యా సంస్థ అని,మారుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పడే విధంగా తయారు చేస్తున్నామని, చిన్నతనం నుండే డిజిటల్ సాంకేతికత ను బోధిస్తూ వారి ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీనియర్ అకాడమిక్ అడ్వైజర్లు సుష్మేంద్ర, , ఐశ్వర్య, లీడ్ ఐఐటి ఫౌండేషన్ సౌత్ అకాడమిక్ ఎక్సలెన్స్ మేనేజర్ రిజ్వాన్ మాట్లాడుతూ లీడ్ పినాకిల్, మరియు ఐఐటీ యొక్క ప్రాముఖ్యత ను వివరించారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ నివేదిత రెడ్డి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**జీవన్ రెడ్డి మాట ఏదైతే వుందో**

# అదే శాసనం

**హస్తం తో వీడిన" జీవన"ప్రయాణం**



.ఏదైతే ఉందో... " అంటూ తనదైన శైలిలో మాటలు కలుపుతూ తెల్లటి బట్టలు భుజంపైన ఎప్పుడూ కండువా లేదా ఒక తువ్వాలా , సాదాసీదాగా కనిపించే వ్యక్తి . వృత్తి రీత్యా న్యాయవాది. పౌర హక్కుల కోసం పనిచేసిన నేత ముక్కుసూటిగా కుండా బద్దలు కొట్టినట్టు మాట్లాడే నైజం.... తెలంగాణ ఉద్యమం లో కెసిఆర్ కి ఎదురు నిలిచి న నేతగా కరీంనగర్ జిల్లాలోనే కాదు... రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న నాయకుడు తాటిపర్తి జీవన్ రెడ్డి. వివాదరహితుడు. మృధుస్వభావి. జీవనన్నగా అటు పౌర హక్కుల నేతగా అందరికీ సుపరిచితుడు. అసెంబ్లీలో మాట్లాడినా, బయట మాట్లాడినా... " ఏదైతే ఉందో..." ఊతపదంతో చెప్పే విషయంలో వాడివేడిగా చెబుతున్న విషయంలో పస ఉంటుంది. రాజకీయాల్లో నిబద్ధత కలిగిన నేత. ఎన్టీఆర్, నాదెండ్ల భాస్కర రావు, వైఎస్ఆర్ లాంటి ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా పనిచేసినా నిరాడంబర జీవితాన్ని గడుపుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తిత్వం ఆయనది. కార్యకర్తలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంట ఉండి మరీ కార్యాలయాలకు వెళ్లి పనులు చక్కబెట్టే మంచితనం ఆయన సొంతం. పార్టీ సమావేశాల కన్నా స్థానిక ప్రజల కార్యక్రమాలకు ఆయన ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అసెంబ్లీ లోపల బయట ఎలాంటి వివాదాలు దరిచేరనివ్వని ఆయన.. ఆగస్టు సంక్షోభంలో నాదెండ్లవైపు నిలబడటం ఆయన రాజకీయ ప్రయాణంలో ఒక బ్రేక్ లా నిలిచిపోయింది. ఆ పరిణామం అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవన్ రెడ్డి ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగారు. వైఎస్ కేబినేట్ లో రోడ్లు భవనాల శాఖ మంత్రిగా పనిచేశారు. జగిత్యాల నుంచి ఇప్పటికే ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇప్పుడు ఏడోసారి అసెంబ్లీలో అడుగుపెట్టి రికార్డు సృష్టించాలని భావిస్తున్నారు.

**రాజకీయ ప్రస్థానం :**

- 1989 లో మొదటిసారిగా మల్యాల పంచాయతీ సమితి అధ్యక్షునిగా ఎన్నిక- 1983 లో టీడీపీలో చేరిక, జగిత్యాల నియోజకవర్గం నుంచి తొలిసారి అసెంబ్లీలో అడుగు, (ఎన్టీఆర్ కేబినేట్ లో ఎక్సైజ్ మంత్రిగా)- 1985 లో ఎమ్మెల్యేగా పోటీ చేసి, టీడీపీ అభ్యర్థి రాజేశంగౌడ్ చేతిలో ఓటమి- 1989 లో కాంగ్రెస్ నుంచి పోటీ గెలుపొంది రెండోసారి అసెంబ్లీకి- 1994 లో అన్యూహ్యంగా తెరపైకి వచ్చిన ఎల్.రమణ టీడీపీ నుంచి బరిలో దిగగా జీవన్‌రెడ్డి ఓటమి- 1996 లో రమణ ఎంపీకి వెళ్లడంతో అదే ఏడాది జగిత్యాల స్థానానికి ఉప ఎన్నికలు జరగ్గా టీడీపీపై జీవన్ భారీ మెజార్టీతో గెలుపు- 1999, 2004 లో జరిగిన ఎన్నికల్లో తిరిగి వరుస విజయాలు- 2006, 2008 లో కరీంనగర్ లోక్‌సభ స్థానానికి టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజీనామా చేయడంతో జరిగిన ఉప ఎన్నికల్లో పోటీ ఓటమి- 2009 లో జరిగిన ఎన్నికల్లో ఓటమి- 2014 లో టీఆర్ఎస్ గాలిని ఎదుర్కొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు - 2014 నుంచి శాసనసభ కాంగ్రెస్ పక్ష ఉపనేతగా కొనసాగారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 28న వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్**

**మార్చి-25పెద్దపల్లి**

ఈ నెల 28 శనివారం రోజున ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న గైనకాలజీ, ఆప్తామాలజిస్ట్, రేడియాలజీ, ఆర్థోపెడిషియన్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ ఎంబిబిఎస్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు 28న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటాతో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52, 351 రూపాయల వేతనం ఉంటుందని, ఇతర వివరాలకు 8499061999, 9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మూడో వార్డులో సిసి రోడ్ల పనులు ప్రారంభం గ్రామ పాలకవర్గం

**సహకారంతో కాలనీ వాసులకి**

**ఎన్నికల ఇచ్చిన హామీలు నెరవేర్చిన మూడో వార్డ్ సభ్యుడు కల్లపల్లి కిరణ్**

**శంకరపట్నం 25మార్చి**

మండలంలోనికేశవపట్నం గ్రామంలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను స టీపీసీసీ మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ టెంకాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామ పరిధిలోని 3వార్డులో 20 లక్షల నిధులతో ఎన్ఆర్ఆజీఎస్ పథకం ద్వారా సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి నరసయ్య, ఉపసర్పంచి ఆకుపత్తిని విజయకుమార్, వార్డు సభ్యులు కళ్ళపల్లి కిరణ్, పంజాల సంపత్, గుర్రం కళావతి, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103